# జీవిత సభ్యత్వం

## 2008 జూలై-ఆగస్టు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము | |
|---|---|---|---|---|
| 1. | 00.08.2008 | పి.సత్యనారాయణ మూర్తి, భీమవరం, ప.గో.జి | రు. | 1000.00 |
| 2. | 00.08.2008 | ఎస్. రాధ, హనుమకొండ | రు. | 1000.00 |
| 3. | 00.08.2008 | ఎన్.లింగం | రు. | 60.00 |
| 4. | 00.08.2008 | డా॥ ఎమ్.వి.మెహెర్ జోష్న, నెల్లిమెర్ల విజయనగరం జిల్లా | రు. | 500.00 |
| 5. | 00.08.2008 | వై.శ్రీనివాస్, కరీంనగర్ | రు. | 700.00 |
| 6 | 00.08.2008 | సి.హెచ్. జనార్ధన్, కరీంనగర్ | రు. | 500.00 |
| 7. | 00.08.2008 | శ్రీమతి సుధా శ్రీనివాస్, ఎం.ఐ.జి., బి.హెచ్.ఇ.ఎల్. | రు. | 1000.00 |
| 8. | 00.07.2008 | జి. సుధాకర్, యూసుఫ్‌గూడ, | రు. | 1000.00 |
| 9 | 00.07.2008 | వి. సూర్య ప్రకాశ్ రావు, జొన్నాడ, విజయనగరం | రు. | 1000.00 |
| | | **మొత్తం** | **రు.** | **6760.00** |

## జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు. మా అడ్రస్ ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :7 సంచిక: 6 హైదరాబాద్ ఆగస్టు 2008 పేజీలు: 40

వార్షిక సభ్యత్వం : రూ.100/-

# మెహెరాబాద్‌లో ఆంధ్రా గెస్ట్‌హౌస్

మెహెరాబాద్‌లో ఆంధ్రా గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అక్టోబరు నెల- విజయదశమి పండుగ రోజుల్లో శ్రీకారం చుట్టనున్నారు.

ఇందుకోసం ఎగువ మెహెరాబాద్‌లో బాబా సమాధికి దగ్గరలో సుమారు 500 గజాల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఈ నూతన గెస్ట్‌హౌస్ నిర్మాణ వ్యవహారాలు పర్యవేక్షిస్తున్న శ్రీ వై.ఎస్.రావ్ తెలిపారు. తెలుగు బాబా ప్రేమికుల సౌకర్యార్థం ఈ అతిథిగృహ నిర్మాణం, స్థలసేకరణతో కలిపి సుమారు రు.30 లక్షల అంచనాలతో చేపట్టామని శ్రీ రావ్ అన్నారు. విశాలమైన రెండు పెద్ద గదులు, ఒకటి పురుషులకోసం, మరొకటి స్త్రీల కోసం అంటే ఒక్కొక్క గదిలో సుమారు 10 మంచాలు చొప్పున పట్టేలా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. బాబా ప్రేమికులకు కనీస సౌకర్యాలతో పాటు వంటమనిషి, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనన్నారు. ఈ అతిథిగృహం వేసవి సెలవల్లో మెహెరాబాద్ విచ్చేసేవారికి, అలాగే రాత్రి బాగా పొద్దుపోయాక ట్రస్టువారు కల్పిస్తున్న సి/డి హాస్టల్సులో బస దొరకని వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. మంచినీటి కోసం పైప్‌లైన్లు, కరెంటు కనెక్షన్‌లు, బోరు త్రవ్వకాలు ఇప్పటికే పూర్తయినాయన్నారు. అక్టోబర్‌లో పనులు ప్రారంభించి జనవరి అమరతిథి నాటికి బాబా ప్రేమికులకు అందుబాటులో ఉంచాలన్నది తమ ఆశయమని శ్రీ వై.వి. రావ్ అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో బాబా ప్రేమికులందరూ వస్తు / నగదు రూపేణా తగిన సహకారం అందించాలని శ్రీ రావు విజ్ఞప్తి చేసారు.

# గోదావరిఖనిలో ప్రేమిక సహవాస్

గోదావరిఖనిలో ప్రేమిక సహవాస్ సెప్టెంబర్ 28 ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు స్థానిక రాజస్థాన్ భవనము, కళ్యాణ్‌నగర్‌లో ఏర్పాటు చేసినట్లు శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ కిషన్‌రావు ముఖ్య అతిదులుగా విచ్చేస్తున్నట్లు శ్రీ రామ్మోహన్‌రావు (92474-05675) ఒక ప్రకటనలో తెలిపారు.

# కొండబాబు సి.డి.

తాడేపల్లిగూడెంలో వుంటున్న వి. కొండబాబు ఇటీవల 2008లో మెహెరాబాద్‌లో జరిగిన అవతారుని అమరతిథి కార్యక్రమాల్ని ఆసాంతం హృద్యంగా చిత్రీకరించి దాన్నంతటినీ సి.డి.గా రూపొందించాడు. మెహెరాబాద్‌లోని - అమరతిథి విశేషాలు మరోమారు గుర్తు చేసుకోవాలనుకునేవారు వి. కొండబాబు, **Ads. Executive, Cable Communications, Seshamahal Road, Tadepalligudem-1 , Mobile: 9848222626** సంప్రదించవల్సింది.





# మెహెర్ సందేశం

**Be honest with yourself and God .**
**Selfless service and love are true divine qualities.**
**only the who love can serve.**

*భగవంతుని సేవలో నిజాయితీగా వుండు.*
*నిస్వార్థ సేవ, ప్రేమ- ఈ రెండు నిజమైన దైవీ లక్షణాలు.*
*సాటివారిని ఎవరైతే ప్రేమించగలరో వారే భగవంతుని సేవకు అర్హులు.*

-మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**

వ్యవస్థాపకులు:
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

# లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. డా॥ దిగంబర్ గాడేకర్ 6-16
3. లార్డ్ మెహెర్ 17-27
4. మద్దుల వారి మెహెర్‌దర్శిని 28
5. మెహెర్‌స్థాన్ ద్వితీయ వార్షికోత్సవం 29-31
6. సహనము 32
7. బాటసారులు 34-35
8. స్త్రీ-మండలి అవసరమా? 36-38
9. జీవిత సభ్యత్వం 39

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

# భైరమంగళకు పాదయాత్ర

బెంగళూరుకు సమీపంలోని చిక్కబనావారా నుండి భైరమంగళ వరకూ అక్టోబరు 18 ఉదయం 7 గంటలనుండి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ ఎ.ఎన్.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పాదయాత్ర అవతారుడు జరిపిన "నవజీవనం" (1949 అక్టోబర్ 16 -1952) పురస్కరించుకుని చికబనావారా నుండి 2008 అక్టోబరు 18 ఉదయం 7 గంటలకు ప్రారంభమై అక్టోబర్ 19 (ఆదివారం) ఉ.11 గంటలకల్లా భైరమంగళకు చేరుకునేలా ఏర్పాటు చేసినట్లు శ్రీ రాజగోపాల్, ఫోన్-9845697738 తెలిపారు. పాదయాత్రలో పాల్గొనగోరువారు అక్టోబరు 17 నాటికి చికబనావారా చేరుకునేలా ప్రయత్నించాలని ఆయన అన్నారు. పాదయాత్ర పొడవునా అవతారుని నామ సంకీర్తనలతో భజనలతో కొనసాగుతుంది. బాబా ప్రేమికులందరూ విశేష సంఖ్యలో వీలు చూసుకుని తప్పక పాల్గొనాలని ప్రతి బాబా సెంటర్‌లో ఈ ప్రకటన చేయాలని ఆయన కోరారు. విచ్చేసే ప్రేమికులందరికీ భోజన, బస ఏర్పాట్లు ఉచితంగా చేశామని, మరిన్ని వివరాల కోసం Mohan Rao .P , Flat No.142, 4th Block, Janapriya Nivas Apartments, Heseraghatta Road, Near Chikkabanavara Rly Station, Chikkabanavara, Bangalore- 560 090, Ph: 9986354805, Email: meherpremkutir@gmail.com. సంప్రదించాలని అన్నారు.

## అవతార్ మెహెర్‌బాబా రాజమండ్రి సెంటర్

గోదావరి నదీ తీరాన, గుమ్మాడాలవారి వీధి, సీతమ్మపేటలో అవతారుని నూతన శాశ్వత భవన ప్రాంగణం రెండు అంతస్థుల్లో అత్యంత సుందరంగా నిర్మించారు. 2వ అంతస్థులో విశాలమైన ప్రార్థనామందిరం ఏర్పాటు చేశారు. ఆరు అడుగుల నిడివిగల అవతారుని చిన్ముద్ర చిత్రాన్ని ప్రధాన హాలులో ఉంచనున్నారు. కేంద్ర భవనాల నిర్మాణం, అక్టోబరు కల్లా పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోందని స్థానిక కేంద్రం అధ్యక్షులు శ్రీ నారాయణరావు తెలిపారు. ఫోన్- 9885269470

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





సంపాదకీయం

# హిందీ నేర్వండి

పిల్లలకి బాధకల్గినా, పట్టరాని ఆనందం వచ్చినా ముందుగా **'అమ్మా'** అనే పిలుస్తారు. చుట్టూతా ఎందరు అమ్మలున్నా , స్త్రీ మూర్తులున్నా ఆ చిన్నారుల మనస్సులో ఉండేది వాళ్ళ అమ్మ ఒక్కతే ! ఓ పెద్దాయన చెప్పిన విషయమిది. అందరూ ఏకీభవిస్తారు కూడా. ఏ విషయంపైనైనా **లగ్నం** ప్రధానం. **లక్ష్యం** అతి ముఖ్యం. మహాభారతంలో ద్రోణాచార్యుడు కౌరవ పాండవులకు విలువిద్య నేర్పే సమయంలో దగ్గర్లోని పెద్ద వృక్షంపై ఏం కనపడుతోందంటే అర్జునుడి సమాధానం మనందరం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. అలాగే మెహెర్‌బాబా ప్రేమికులందరికి ఆయన్ని **జై మెహెర్‌బాబా, జైబాబా** లేదా బాబా అని పిలిచినా, ఆ ప్రేమికుల మదిలో అవతార్ మెహెర్‌బాబా ఉంటే వారు ఎలా సంభోదించినా ఫరవాలేదు.

ఇదంతా ఎందుకంటే, ఇటీవల జూలై 27న మెహెరస్థాన్‌లో శ్రీమతి డాలీ దస్తూర్ ప్రసంగిస్తూ బాబా ప్రేమికులందరూ **"జై బాబా అని కాదు. జై మెహెర్‌బాబా"** అనమన్నారు. సమాజంలో ఎందరో బాబాలు వస్తున్నారని అందుకే ఇలా చెప్తున్నానని ఆమె అన్నారు.

మనస్సులోని **బాబా** ప్రధానం కానీ, పెదవులతో ఏమని పిలిచినా ఏముంది?

అలాగే, ఆమె తన ప్రసంగంలో అందరూ హిందీ నేర్వండని సలహా ఇచ్చారు.

ఇదేం చోద్యం !! మరిన్ని భాషలు నేర్చుకోవాలనే తృష్ణ ఉండటం ముదావహం.

కానీ, హిందీ భాష రాదన్న నెపంతో మెహెరాబాద్‌లో బాబా సమాధి సేవకు అనర్హులుగా ఆమె ప్రకటించడం ఏమాత్రం సబబు కాదు. మరోకోణంలో మౌనావతారునికి భాషాభేదం ఆపాదించడమే అవుతుంది. ఈ ఏడాది మౌనదిన సందర్భంగా సమాధి సేవకు రాజమండ్రి నుండి వెళ్ళిన ఇద్దరు మహిళలు తెల్లవారు ఝాముననే లేచి, చలిలో స్నానాలు ముగించుకుని, అందరికంటే ముందుగా ఉండాలని, అవతారుని సమాధి సేవ చేసుకోవాలని, నిండైన ప్రేమతో క్యూలో నిల్చుంటే, పైన చెప్పిన ఇరువురి మహిళల్లో ఒకరికి హిందిరాదని చెప్పి ఆమెని శ్రీమతి డాలీ దస్తూర్ సమాధి సేవకు లోనికి అంగీకరించలేదు. ఆమెతో వెళ్ళిన మరొకరికి మాత్రం, భాష వచ్చిన కారణంగా ఆమెను అనుమతించినా, **మేమిద్దరం కలిసి వచ్చాం. చిన్ని విషయమై ఒక్కరినే అనుమతించడం భావ్యం కాదని**, శ్రీమతి డాలీకి వినమ్రంగా జైబాబా అని చెప్పి తాము వెనుతిరిగామని చెమ్మగిల్లిన కళ్ళతో వారు మాకు చెప్పారు. ఆ మహిళలిద్దరికి కేవలం బాబా ప్రేమబంధం మాత్రమే. ఏలాంటి బంధుత్వం లేదు. వీరెందరికో ఆదర్శం. జూలై 27న కొవ్వూరు ప్రేమిక సహవాస్‌లో ఈ విషయమై రివ్వున ఎగిసిపడే కెరటాల్లా పలువురు ఆక్షేపణ వ్యక్తం చేసారు. మర్యాదలు అడ్డొచ్చి, ఆనాడు వారెవరూ మనస్సులోని మాట పెదవి దాటనీయలేదు.

# డా॥ దిగంబర్ గాడేకర్

*(మల్లాది కృష్ణానంద్)*

గాడేకర్ వంశీయులపేరు చెబితేనే మేను పులకరిస్తుంది. అవతారుని ఎడల వారి ప్రేమ నిరుపమానమైనది. మనకి తెలిసి మూడు తరాలుగా గాడేకర్ వారసులు అవతారుడు ఆశించే రీతిలో ఆయన ప్రేమ- సేవలలో నిమగ్నమయ్యారు.

డా॥ దిగంబర్ గాడేకర్ తెలుగు పాఠకులు చాలా మందికి పరిచయమే. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో సెంట్రల్ యూనివర్శిటీ ఉప- కులపతి (వైస్-ఛాన్సలర్)గా ఆయన పదవీ విరమణ చేశారు. అంతకిత్రం - జియాలజిస్టుగా, భారత ప్రభుత్వరంగ సంస్థ ఓ.యన్.జి.సి.లో, అలాగే ముప్పై సంవత్సరాలకు పైగా బరోడా విశ్వవిద్యాలయంలో జియోలజీ శాఖ అధిపతిగా పనిచేశారు. వీరి తండ్రి రామచంద్ర గాడేకర్, 19 సంవత్సరాల వయస్సులో మెహెరాబాద్‌లో తొలిసారిగా మెహెర్‌బాబాను దర్శించుకుని, కడదాకా ఆయన నామస్మరణలో తరించాడాయన.

ఒక సందర్భంలో **"భక్తశిరోమణి గాడేకర్ సాహెబ్ కీ జై"** అని సాక్షాత్తూ కలియుగావతారుడు అవతార్ మెహెర్‌బాబా ఆయన్ని ప్రశంశిస్తూ, తన మండలి వారందరిచేత జయజయధ్వానాలు చేయించారు.

రామచంద్ర గాడేకర్ తండ్రి కానోజ్ గాడేకర్ సయితం అవతారుని సేవలో ఎంతగానో తరించారు.

కానోజ్ గాడేకర్ ఒక నిరుపేద హరిజనుడు.

బాబా పాదాలకు చెప్పులు కుట్టి ఇచ్చి, ఆయన మెప్పు పొందిన ధన్యుడాయన.

కానోజ్ గాడేకర్ కుమారుడు రామచంద్ర గాడేకర్.

వీరి కుమారుడు డా॥ దిగంబర్ గాడేకర్.

ఇలా మూడు తరాలలో అవతారుని నామ స్మరణతో తరించడమేకాదు. తరతరాలుగా, అంచలంచెలుగా అధ్యాత్మికోన్నతి- సామాజికోన్నతి ఆయన ఆశీర్వచనంతో సాధ్యమైందని వినమ్రంగా డా॥ దిగంబర్ గాడేకర్ రెండు చేతులు జోడించి ప్రేమతో, కృతజ్ఞత-భక్తి భావాలతో మాతో ఇటీవల చెప్పారు.

2008 ఏప్రిల్ 30న హైదరాబాద్‌కు వచ్చిన డా॥దిగంబర్ గాడేకర్ **'మెహెర్‌బాబా'** పత్రిక ప్రతినిధితో కొద్దిసేపు మాట్లాడారు.





తెలుగు బాబా ప్రేమికులకు - మీ మాటలుగా - మీ స్వగతం క్లుప్తంగా చెప్పమనగానే - సుమారు రెండున్నర గంటలపాటు ఎన్నో విషయాలు వివరంగా చెప్పారు.

ఆ విశేషాలన్నీ - ఆయన మాటల్లోనే అందించే ప్రయత్నం చేస్తున్నాము.

దయచేసి పరిశీలించండి!!

స్పందించగలరు సుమీ!! !!!

మా తాతగారు కానోజ్ గాడేకర్.

ఆయన 1922 ప్రాంతంలోనే మెహెర్‌బాబాను దర్శించుకున్నారు.

ఆయన అహ్మద్‌నగర్‌లో ఉండేవారు. పేదరికం, నిరక్ష్యరాస్యత- ఆయన సొంతం.

కులవృత్తిగా చెప్పులు కుట్టేవాడాయన.

మెహెర్‌బాబా కార్యదర్శి ఆదీ-కె-ఇరానీ మీ అందరికీ బాగా తెలుసు. ఆయన గారి తల్లి పేరు గుల్మాయి.

ఆమె ఒక సందర్భంలో - మా తాతగారి దగ్గర చెప్పులు కొనుగోలు చేసి- వాటిని పూనేలో వుంటున్న మెహెర్‌బాబాకు బహుకరించింది.

ఆ చెప్పులు కుట్టడంలో మా తాతగారు తన పనితనాన్నంతా చూపించారనాలి.

ఎంతో మెత్తగా, అందంగా - ఆ చెప్పులున్నాయి.

ఆ చెప్పుల్ని తొడుక్కున్న మెహెర్‌బాబా - ఈ చెప్పులు ఎక్కడివి?- ఎవరు చేశారు? ఇత్యాది ప్రశ్నలు గుల్మాయిని అడగటంతో ఆమె మా తాతగారి గురించి తనకు తెలిసిందంతా చెప్పింది.

ఆ చెప్పుల్ని బాబా చాలా కాలం ధరించారు.

అవి తెగిపోయినా, చిరిగిపోయినా సరే, కానోజీసాబ్‌తో కుట్టించుకుని, తిరిగి వాటినే చాలాకాలం వాడారు.

నేటికీ అవతారుని మ్యూజియంలో ఈ చెప్పులు భద్రపరిచారు.

అలాగే, బాబా ధరించిన కమిలీ కోటు కూడా ఎన్నిమార్లు తూట్లు పడ్డా- తన పనితనంతో మా తాతగారు అనేకమార్లు కుట్టి - బాబాను మెప్పించారు.

ఆ రకంగా మా తాతగారు అవతారుని సన్నిధిలో కాలం గడిపారు.

కానోజ్ గాడేకర్‌గారి కుమారుడు రామచంద్ర గాడేకర్.

నేను ఈయనగారి కుమారుడిని.

రామచంద్ర గాడేకర్ - అంటే మా తండ్రి గారికి 19 సంవత్సరాల వయస్సులో - తరచు కడుపు నొప్పితో బాధపడుతుండేవారు. ఆరోగ్యం బాగా ఉండేది కాదు. ఎంత వైద్యం చేయించినా కడుపు నొప్పి నయం కాలేదు. ఒక రోజున తన మిత్రులు, తన తండ్రి సలహా మేరకు, మెహెరాబాద్‌లోవున్న మెహెర్‌బాబాను దర్శించుకున్నారు.

అప్పట్లో (1923) బాబా మెహెరాబాద్‌లో ఉంటున్నారు. మెహెర్‌బాబాకు తన కడుపునొప్పి గురించి చెప్పుకుందామని బాబా దర్శనార్థం వచ్చారు.

రోగం నయం చేయించుకుందామని బాబా దగ్గరకు వచ్చిన మా తండ్రి బాబాను దర్శించుకునే సమయంలో తాను వచ్చిన అసలు విషయం మరిచిపోయారు.

ఎందుకు ఇక్కడికి వచ్చావ్? ఏం కావాలని? అని బాబా అడిగితే, 'భగవత్ సాక్షాత్కారం' కావాలి బాబా అని ముక్తసరిగా అన్నారాయన.

అప్పటికి మా తండ్రిగారి వయస్సు కేవలం 19 సంవత్సరాలు. ఆ వయస్సువాళ్ళు ఆధ్యాత్మికంగా భగవత్ సాక్షాత్కారం గురించి మాట్లాడే సరికి బాబా ఆశ్చర్యంతో, ఆ





మాటకు అర్థం తెలుసా? అని ఎదురు ప్రశ్నించారు.

అంతేకాదు, ఆ సందర్భంలో బాబా దగ్గరున్న మండలి వారందరినీ ఉద్దేశించి, భగవత్ సాక్షాత్కారం గురించి ఎంతో వివరంగా బాబా చెప్పారు.

అందరూ చాలా సంతోషించారు.

ఇదిలావుంటే మా నాన్న తాను వచ్చిన పని, బాబాకు తన కడుపునొప్పి చెప్పాలనుకున్న విషయాన్ని పూర్తిగా మరిచిపోయారు.

ఐతే, ఇంతకీ నీ రాకకు అసలు కారణం ఏమిటీ అని బాబానే గుర్తుచేస్తే, అప్పుడు ఆయన తన కడుపు నొప్పి బాధ గురించి చెప్పారు.

దాంతో- బాబా తన దగ్గరున్న కొన్ని మందు బిళ్ళలు ఇచ్చారు. వాటిని వాడినాక- తిరిగి ఆ నొప్పి ఆయనకు రాలేదు. ఆరోగ్యం పూర్తిగా నయమయింది.

దీంతో బాబా పట్ల ఆరాధ్యభావం ఆయనలో మరింత పెరిగింది. అప్పట్లో ఆయన అహ్మద్‌నగర్‌లో చదువుకుంటున్నారు. చదువుల్లో అందరికంటే ముందంజలో వుండేవారు. ఆ తర్వాత మా నాన్న వాళ్ళ పేదరికం గురించి బాగా తెలిసిన బాబా ఆయన చదువులకయ్యే ఫీజులు బాబానే కట్టడం మొదలెట్టారు.

1924, 1925 సంవత్సరాలలో మెహెరాబాద్‌లో బాబా ఆశ్రమానికి ఆయన తరచు వెళ్ళడం ప్రారంభించారు.

ఆ రోజుల్లో మెహెర్‌బాబా ఎంతో మధురంగా పాటలు పాడేవారు.

గంభీరంగా ఎన్నో సందేశాలు ఇచ్చారు.

తొలినాళ్ళలో మెహెరుడి కమ్మని గళం మా నాన్నగారిని ఎంతగానో ఆకర్షించిందని ఆయన తరచు చెప్పేవారు.

ఆ మాదిరిగా మెహెరుడిపట్ల ఆకర్షణ, ఆరాధ్యభావం క్రమేణా ఆయనలో అధికమయ్యాయి.

అనంతరం గ్రాడ్యుయేషన్ పూర్తయింది. వివాహం కూడా చేసుకున్నారు.

మా నాన్నగారికి మెహెరాబాద్‌లో బాబా నిర్వహిస్తున్న హజ్రత్ బాబాజాన్ హైస్కూలులో టీచర్‌గా ఉద్యోగం ఇచ్చారు.

1926-27లో మా కుటుంబం అంతా మెహెరాబాద్‌కు వచ్చేసింది. మాకు ఒక చిన్న క్వార్టర్సు కేటాయించారు. మా తాతగారు కూడా ఈ క్వార్టర్సులోనే ఉండేవారు.

మా నాన్నగారి పెళ్ళికి బాబా స్వయంగా హాజరయ్యారు.

విశేషం ఏమిటంటే పెళ్ళి అయ్యాక బాబా మా నాన్నగార్ని బ్రహ్మచర్యం పాటించమన్నారు.

క్రొత్తగా పెళ్ళయింది. నూతన వధువుకి సహజంగా ఉండే ఊహలకు, ఆలోచనలకు బాబా పగ్గాలేసినట్లైంది.

మా నాన్నగారు బాబా ఆదేశాల్ని తు.చ. తప్పక ఆచరించారు.

దాంతో ఆమె మెంటల్ డిప్రెషన్‌తో దగ్గర్లోని నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

ఇది 1928 నాటి మాట. ఈ విషయం తెలిసిన బాబా జరిగిందేదో - మంచికే జరిగిందన్నారు.

ఆ తర్వాత మెహెరాబాద్‌లో హజ్రత్ బాబాజాన్ స్కూలు మూసి వేశారు.

దాంతో బి.ఇ.డి శిక్షణ చేయాలని ఆయన పూనే చేరారు.

పూనేలో పగటి పూట కాలేజీలో చదువుకుంటూ సాయంత్రంపూట నగర మరికివాడల్లో సోషల్‌వర్క్ క్రింద అనేక సాంఘిక కార్యక్రమాలు చేపట్టారు. మురికి వాడల్లోని పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించారు.

1930 ప్రాంతంలో కొందరు (యువతీ- యువకులు) బాబా దర్శనార్థం మెహెరాబాద్‌కు వచ్చారు.

వారిలో ఒక అమ్మాయి బాబా పాదాలకు నమస్కరిస్తుండగా, బాబా మా నాన్నగారికేసి ఆ అమ్మాయిని చూపిస్తూ- మీ యిద్దరూ 'సరైన జోడి' అని అన్నారు.

యిద్దరూ పెళ్ళి చేసుకోవాల్సిందని చెప్పడానికి సంకేతంగా ఆ సమయంలో అక్కడివారందరూ భావించారు.

ఆ అమ్మాయి తరఫువాళ్ళు బాగా ధనవంతులు. ఆమె పేరు గుణతాయి. ఆ రోజున ఆ అమ్మాయి బాబా కాలివేలికి ఒక బంగారు ఉంగరాన్ని బహుకరించింది.

గుణతాయి- ఆమె బాల్య వితంతురాలు. తొమ్మిదేళ్ళ వయస్సులోనే పెద్దలు పెళ్ళి చేస్తే, భర్త 12 సంవత్సరాల వయస్సులోనే దివంగతుడయ్యాడు.

అనంతరం ఆమె బాగా చదువుకుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా పాల్గొంటుండేది.

ఐతే, మెహెర్‌బాబా ఈమె వివాహం- రామచంద్ర గాడేకర్‌తో ప్రతిపాదించినప్పటికీ ఆయన పేదరికం పెళ్ళికి అడ్డువచ్చింది.

అమ్మాయి తరఫువాళ్ళు ససేమిరా ఈ సంబంధం వద్దన్నారు.





ఐతే, అమ్మాయి- అబ్బాయి- యిద్దరూ పెద్దల్ని ఎదిరించి పూనేనుంచి అహ్మద్‌నగర్‌కు పారిపోయి రహస్యంగా - గాంధర్వ వివాహం చేసుకున్నారు. మెహెరుడు, తన మండలి వారందరితో కల్సి వచ్చి వధూవరుల్ని ఆశీర్వదించారు. అనంతరం అందరికీ ప్రసాదం పంచి పెట్టారు.

రామచంద్ర గాడేకర్ - గుణతాయిల ఆఖరి బిడ్డగా 1936లో నేను జన్మించాను. నాకంటే ముందు ఒక అక్కయ్య నళిని (1934) జన్మించింది. 1931లో మానాన్న సంగమనేర్ ప్రాంతంలో ప్రభుత్వ రెవెన్యూ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత షోలాపూర్ బదిలీ అయ్యారు. ఆయన ఎక్కడవున్నా ఏ ప్రాంతంలో ఉద్యోగంలో వున్నా తన తీరిక సమయాన్నంతా బాబా నామవ్యాప్తి కోసం కృషిచేశేవాడు.

ఆ తర్వాత ఆయన స్కాలర్‌షిప్ మీద ఎడిన్‌బరో విశ్వవిద్యాలయానికి ఉన్నత విద్యకై వెళ్ళారు. 1938లో స్కాట్‌లెండ్ విశ్వవిద్యాలయం నుండి డిప్లొమా ఇన్ ఎడ్యుకేషన్ పట్టా పొందారు.

స్కాట్‌లెండ్ వెళ్ళేటప్పుడు ఓడ ప్రయాణం చెయ్యాల్సి ఉంది. ఆయన ఒంటరిగా ప్రయాణం చేస్తున్నారని మా అమ్మ ఎంతో ఆందోళనతో ఉంది. ఐతే, గమ్మత్తుగా, మా నాన్న ప్రయాణిస్తున్న ఓడలోనే బాబా యూరోప్ పర్యటనకై బయల్దేరారు. బాబా ఫ్రాన్స్ వెళ్ళారు. ముంబాయి నుంచి ఫ్రాన్స్ దాకా ఆ ఓడలో మా నాన్న బాబాతోనే కలిసి ప్రయాణం చేశారు.

విదేశాల్లో చదువు పూర్తి చేసుకుని తిరిగి వచ్చాక ఆయన్ని జిల్లా విద్యాశాఖాధికారిగా షోలాపూర్‌లో పోస్టింగ్ ఇచ్చారు. జిల్లా అధికారిగా ఆయన ఏ మారుమూల గ్రామంలో పర్యటించినా అవతారుడి నామం అక్కడి వారి చెవులు తాకేలా సాయంత్రం సమయాల్లో బాబా సందేశాలపై ప్రసంగించేవారు. బాబా ఫోటోలు, సాహిత్యం పంపిణీ చేసేవారు. తానుండే ప్రాంతంలో బాబా సెంటర్ నెలకొల్పేవారు.

ఆ మాదిరిగా షోలాపూర్‌లో బాబా సెంటర్ నెలకొల్పి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు.

1943 ఫిబ్రవరి 25న బాబా పుట్టిన రోజుని షోలాపూర్‌లో ఎంతో ఘనంగా జరిపాలని నిర్ణయించారు. ఈ విషయమే బాబాకి ముందుగా చెబితే, తాను తప్పక షోలాపూర్ ఆ రోజుకి వస్తానని చెప్పారు. ఆ సందర్భంగా షోలాపూర్‌లో అతిపెద్ద కార్యక్రమం నిర్వహించారు.

బాబా- మండలివారి కోసమని షోలాపూర్‌లో ఒక పెద్ద బంగళా అద్దెకు తీసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఎందరో జిల్లా అధికారులు, టీచర్లు- ఇతర పెద్దలు హాజరయ్యారు. ఘజల్సు- కవ్వాలీలు ఆలాపించారు. ఈ ఏర్పాట్లుపట్ల బాబా అమితంగా ఆనందం, సంతృప్తి ప్రకటించారు. షోలాపూర్ చుట్టుప్రక్కల కూడా అనేక మారుమూల గ్రామాలు బాబా సందర్శించారు. ఈ కార్యక్రమానికి బాబా తన 40 మంది మండలి సభ్యులతో హాజరయ్యారు.

మా అమ్మ- గుణతాయి- బాబా మండలి వారందరికీ భోజనాలు స్వయంగా వండి- వడ్డించింది.

అప్పటికి మా వయస్సు 10 సంవత్సరాలులోపే. బాబా మమ్మల్ని తన ఒడిలోకి తీసుకుని ముద్దాడారు. మాతో ఆటలు ఆడారు. కుస్తీపట్టు పడదామా? అన్నారు. అవతారుని ఆ ఆటలు - ఆయన మాపై చూపిన ప్రేమ- ఆప్యాయత- నా మదిలో ఇంకా పచ్చగానే వున్నాయి. ఆయన దైవీ ముఖవర్చస్సు, కళ్ళలో దేదీప్యమానమైన కాంతి, నును వెచ్చని, సున్నిత స్పర్శ నాకింకా గుర్తున్నాయి.

ఆ రోజుల్లో మా నాన్న వాళ్ళు ఒక చిన్న అద్దె ఇంట్లో వుండేవారు.

బాబా కోసం ప్రత్యేకంగా ఒక పెద్ద బంగళా అద్దెకు తీసుకుని కార్యక్రమాల్ని ఘనంగా జరిపించారు.

ఐతే, విశేషం ఏమిటో తెలుసాండి. ఈ కార్యక్రమం అయిపోగానే, బాబా - మా కుటుంబం అంతా ఈ పెద్ద బంగళాలో ఉండమని ఆదేశించారు. అందుకయ్యే అద్దె- ఒక ఏడాదిపాటు తాను భరిస్తున్నానని బాబా ప్రకటించారు.

బాబా ఆదేశాలననుసరించి మేము ఆ పెద్ద బంగళాలో ఏడాదిపాటు వున్నాం. సంవత్సరం పూర్తవుతుండగానే, మా నాన్నగార్ని షోలాపూర్ నుంచి అహ్మద్‌నగర్‌కి బదిలీ చేశారు.

అప్పుడు అర్థమయింది- బాబా ఎందుకు ఏడాది పాటు ఈ బంగళాలో ఉండాలని ఆజ్ఞాపించారో!!

అహ్మద్‌నగర్‌లో మా ఇల్లు నగరం నడిబొడ్డున ఉండేది. మా నాన్న నగర్‌లో జిల్లా విద్యాశాఖాధికారిగా ఉన్నారు. ఆ రోజుల్లో బాబా నగర్‌కు ఎప్పుడు వచ్చినా, ఆ దారిన వెళ్తున్నప్పుడల్లా - మా యింటికి తప్పక వచ్చేవారు.

బాబా కొన్నిసార్లు భోజనానికి వస్తున్నానని చెప్పి వచ్చేవారు. కొన్నిసార్లు ముందుగా ఏమీ కబురు లేకుండానే, నేరుగా కిచెన్‌లోకి వెళ్ళేవారు. కిచెన్‌లో మా అమ్మని ప్రక్కకి తప్పుకొమ్మనమని అవతారుడే స్వయంగా తన చేతులతో తన ప్రసాదంగా మండలివారందరికీ వడ్డించేవారు.





ఆ తర్వాత రెండు మూడు సంవత్సరాకు తిరిగి మమ్మల్ని షోలాపూర్‌కి బదిలీ చేశారు. 1947 ప్రాంతంలో, భారత స్వాతంత్ర్యనంతరం మా నాన్నగార్ని పూనేకు ట్రాన్స్‌ఫర్ చేశారు. పూనేలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ ఏర్పాటులో మా నాన్న ప్రధాన పాత్ర పోషించారు.

ఆ దరిమలా పూనేలో తొలి మెహెరుని సెంటర్ 1947 ప్రాంతంలో మా ఇంట్లోనే ప్రారంభమయింది. మా నాన్నగారితోపాటు ప్రొఫెసర్ సి.డి.దేశముఖ్, డా॥ అబ్దుల్ ఘనీ- పూనేలో బాబా కార్యక్రమాలలో పాల్గొనేవారు.

మా నాన్న ద్వారా చాలామంది బాబా పరిధిలోకి వచ్చారు. కె.కె.రామక్రిష్ణన్ కూడా అందులో ఒకరని చెప్పాలి.

పూనేలో వుండగా కూడా బాబా పలుమార్లు మా యింటికి వచ్చారు. పూనేలో 1954, 1955 లలో జరిగిన బాబా సహవాస్‌ల ఏర్పాటులో మా నాయన చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. 1953లో బాబా ఆంధ్రా పర్యటన సందర్భంలో కూడా మా నాయన బాబా మండలితో పాటు ఉన్నారు.

డా॥ సి.డి. దేశముఖ్ సంకలనం చేసిన ఆరతిని మా నాన్న చక్కగా పాడేవారు. ఆంధ్ర పర్యటనలో భాగంగా, బాబా పలు గృహాలు సందర్శించినప్పుడు, ప్రతి ఇంట్లో బాబా ఆదేశాల మేరకు మా నాయన- బాబా ఆరతిని కమ్మగా ఆలాపించారు.

బాబా చెన్నై పర్యటనలో కూడా మా నాయన బాబాతో పాటు ఉన్నారు. ఈ సందర్భంగా ఒక చక్కని పాటను, ప్రత్యేకంగా రాసి, బాబా ఎదుట ఆలాపించానని ఆయన నాతో పలుమార్లు చెప్పారు.

మా నాన్న స్వయంగా విద్యావంతుడు. చక్కని గళం ఆయనకుండేది. ఎన్నో మధుర గీతాలు అవతారునిపై ఆయన రాసి, ఆలాపించారు. ఆయన రాసిన పాటలు ఎంతో మధురంగా ఉండేవి. అంతేకాదు. ప్రేమ, భక్తి, రాగ, భావయుక్తంగా వుండేవి.

నేను పూనేలో ఉంటుండగానే 1958లో - జియోలజీ- భూగర్భశాస్త్రంలో యం. ఎస్సీ పూర్తి చేశాను. పూనే విశ్వవిద్యాలయంలో ప్రప్రథముడిగా నేను ఎం.ఎస్సీలో నెగ్గాను. అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో సీటు వచ్చింది. అప్పటికి మా నాయన వృధాప్యపు అంచుల్లోకి చేరారు. ఆయన ఆరోగ్యం సన్నగిల్లింది.

అమెరికా వెళ్ళాలా? మానుకోవాలా? అనే డోలాయమానంలో పడ్డాను. ఐతే, భయం వద్దు- అమెరికా వెళ్ళమని బాబా భరోసా ఇచ్చారు.

ముంబాయి రాష్ట్ర ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమశాఖ అధిపతిగా ఉన్నత పదవిలో

ఆయన వచ్చేశారు. సున్నిత మనస్కుడాయన. చాలా నెమ్మదిగా, మృదువుగా మాట్లాడేవారు. తన దగ్గర పనిచేసే జవాను ఇంటికి వెళ్ళి బాబా భజన చేయడానికి సంతోషించేవాడు. ఆఫీసు పని మినహాయిస్తే, మిగిలిన సమయమంతా బాబా కోసం బాబా నామ వ్యాప్తికోసం తపించాడాయన.

లింఫ్‌గ్లాండ్స్ క్యాన్సర్‌గా – ఆయనకి వచ్చిన వ్యాధిని నిర్ధారించారు.

ఇప్పటిలా కాన్సర్‌కు సరైన మందులు లేవు. వైద్య శాస్త్రం బాగా అభివృద్ధిచెందని రోజులవి. శరీరంలోపలికి ఎక్సరే కిరణాలు పంపేవారు. చాలా బాధ అనుభవించాడాయన. ఆ సమయంలో మా అమ్మ– నాన్నలను కొన్ని రోజులపాటు మెహెరాజాద్‌లో వుండమని బాబా కబురు పంపారు. అలాగే, మా తల్లితండ్రులిద్దరూ బాబా నివాసానికి మెహెరాజాద్ వెళ్ళారు.

బాబా చెంత కొద్దిరోజులు వున్నారు.

ఒక రోజున బాబా మా అమ్మతో – రామచందర్ త్వరలో నన్ను చేరతాడని హెచ్చరించారు. అతనికి ఇవ్వాల్సిన మందులు అవీ వేళకు ఇయ్యమని సూచించారు. అతను నాకెంతో కావల్సినవాడని మా అమ్మను హెచ్చరించారు.

మెహెరాజాద్ వదలి తిరిగి పూనే వెళ్ళే సమయంలో టాక్సీలో అమ్మా– నాన్నలు కూర్చున్నారు.

ఆ సమయంలో బాబా స్వయంగా తన గదిలోంచి కారు దాకా వచ్చారు. బాబాతో పాటు మండలి వారందరూ వీడ్కోలు చెప్పేందుకు కారు దాకా వచ్చారు.

గాడేకర్ దంపతులిద్దరికి వీడ్కోలు చెప్పి సాగనంపేందుకు ముందుగా

**"భక్త శిరోమణి గాడేకర్ సాహెబ్‌కీజై"**

అని గొంతెత్తి బిగ్గరగా జయజయనాదాలు చేయమని సాక్షాత్తూ భగవంతుడు, అవతారమూర్తి తన మండలి సభ్యుల్ని ఆదేశించారు.

పూనే తిరిగొచ్చారు.

ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది.

1959 జనవరిలో నేను అమెరికాకు వెళ్ళాను.

1959 మార్చి 12న నాన్న గారు పూనేలోనే బాబాలో ఐక్యమయ్యారు.

అంతక్రితం మూడ్రోజుల ముందు మహా శివరాత్రి పండుగ జరిగింది. మహాశివరాత్రి నాడు మెహెర్‌బాబా పూనేలోని మా యింటికి వచ్చారు.

భగవానుడు శివశంకరుడు నీ ఎదుట వున్నాడు. దర్శించుకోమని మా నాన్నతో





బాబా అన్నారు. మా అమ్మ కన్నీరు పెట్టింది.

మా నాన్న అలా మంచంపై రోగపీడితుడై ఉండగా మెహెర్‌బాబా ఆయన మంచం దగ్గరగా ఏకాంతంగా కొన్ని క్షణాలు కూర్చున్నారు. బాబా ప్రేమికులు – మండలి వారందర్నీ గది బయటనే ఉండమన్నారు.

తండ్రి తుదిశ్వాస విడిచాక టెలిఫోన్‌లో అంత్యక్రియలు ఎలా జరిపించాలని బాబాని మా అమ్మ అడిగింది.

హిందూ ధర్మ ఆచారాల ప్రకారం అంత్యక్రియలు జరిపించమని బాబా ఆదేశించారు. అస్తికలు భద్రపరచి ఏప్రిల్ మొదటి వారంలో మెహెరాబాద్‌కు తీసుకు రమ్మన్నారు.

మెహెరాబాద్‌లో టేబుల్‌హౌస్‌కు దగ్గరలో, ముందుగా తీసివుంచిన గోతిలో రామచందర్ గాడేకర్ అస్తికలు భూమిలో బాబా స్వయంగా ఉంచి అనంతరం పుష్పగుచ్ఛం ఉంచారు. అనంతరం మా తండ్రిగారి సమాధి దగ్గర తన మండలి సభ్యులందర్నీ ప్రణమిల్లి పుష్పాలుంచమని బాబా కోరారు.

గాడేకర్ అదృష్టవంతుడు. ఆయన అంత్యక్రియలు స్వయంగా అవతారుడు నిర్వహించాడని పేర్కొంటూ అమెరికాలో వున్న నాకు బాబా కేబుల్ పంపారు.

"Be Happy. Your father has come to me."

అని బాబా కేబుల్‌లో పేర్కొన్నారు. బాబా ఆదేశాల ప్రకారం, ఆయన ఆనందంగా ఉండమన్నారని చెప్పి, ఆ కేబుల్ చదువుకుని, చాక్లెట్లు కొనుక్కుని నోట్లో వేసుకున్నాను. నా మిత్రులకూ కొన్ని ఇచ్చాను.

1960లో నేను తిరిగి పూనే వచ్చాను మా అప్పగారు నళిని, అప్పటికి తన యం.బి.బి.యస్., పూర్తి చేసింది. ప్రభుత్వ వైద్యాధికారిగా పూనే ఆసుపత్రిలో చేరింది. గుణతాయి– మా తల్లి సంఘసేవకురాలుగా గొప్ప కీర్తి గడించింది.

నాకు క్లాస్ వన్ ఆఫీసర్‌గా ONGC లో ఉద్యోగం వచ్చింది.

క్రమేణా– మా కుటుంబం బాబా కృపవల్ల చెప్పులుకుట్టుకునే స్థాయినుంచి సమాజంలో ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకుంది.

1961లో నా వివాహం అయింది.

నాకు ముగ్గురు కుమారులు, ఒక్క కుమార్తెనూ. అందరూ బాగా స్థిరపడ్డారు. నా పెద్ద కుమారుడికి బాబానే మెహెర్ రామ్ అని పేరు పెట్టారు. నా తండ్రిపేరు 'రాం'ను బాబానే సూచించారు. అలాగే కుమార్తె పేరును కూడా బాబానే 'మెహెరా'గా సూచించారు. అమ్మాయి పుట్టిందని తెలియగానే బాబా My Love & Blessings to Mehera అని

టెలిగ్రాం యిచ్చారు.

నేను బరోడా విశ్వవిద్యాలయంలో సుమారు 30 సంవత్సరాలు Geology Department Head గా పనిచేశాను. అక్కడ రిటైరయ్యాక ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో గల సెంట్రల్ యూనివర్శిటీ వ్యవస్థాపక ఉప-కులపతి బాధ్యతలు చేపట్టి, ఐదు సంవత్సరాల కాలపరిమితి పూర్తిగా వున్నాను.

నా మూడవ కుమారుని పేరు దర్శన్. వాడు 1969లో బాబా మహాగొప్ప దర్శనం సమయంలో జన్మించాడు. ఆఖరివాడు, నాల్గవ వాడు నిరంజన్- యు.ఎస్.లో వున్నాడు. నా భార్య- ఊర్మిళ, సాధారణ గృహిణిగా నా బాగోగులు చూసుకుంటోంది. అని, మెహెర్‌బాబా అన్ని విషయాల్లో తనకు అన్ని వేళల్లో తోడూ- నీడగా ఉంటున్నాడని తన స్వగతం ముగించారు.

ప్రస్తుతం తాను ఎక్కువగా ముంబాయిలో వుంటున్నానన్నారు. పెద్దకుమారుడు- బాబా తరచు వచ్చి వెళ్ళిన పూనేలోని సొంత ఇంట్లో వుంటున్నాడు. అలా పూనే- ముంబాయిల మధ్య తిరుగుతూ అవతారుని కార్యక్రమాలలో పాల్గొంటూ తన శేషజీవితం గడుపుతున్నానన్నారు.

ఆయనది తండ్రి పోలికో.. ఏమో....

డా॥ దిగంబర్‌జీ మాట్లాడుతుంటే కూడా చాలా సన్నగా, మృదువుగా, ప్రశాంతంగా వుంటుంది. ఆయన మాటల్లో ఎక్కడా తొందరపాటు ఉండదు. నింపాదిగా, ప్రశాంతంగా, ప్రేమతో మాట్లాడుతూ తమ మూడు తరాల విషయాలు- అవతారుని సేవలో వారు సేద తీరిన తీరు వివరించారు.

ధన్యులు కదాండీ!! మరి!!!!

---

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మెగాడైరీ, మెహెర్ ప్రేమికుల భారత్ మెగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని శ్రీ బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డు ద్వారా రాసి బి. క్రిష్ణయ్య, ప్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది.





# అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ,
లార్డ్ మెహెర్
వాల్యూం-3 (1925-29)
**మెహెర్‌ప్రభు - వాల్యూం-3**
***- తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

విష్ణు సన్నిహితమిత్రుడు నీలు. ఇతని పూర్తి పేరు వినాయక్ నీలకంఠ గాడ్సే.

కుర్రవాడు. వయస్సు ఇరవై నాల్గేళ్ళు. డాక్టరు చదువు చదువుతున్నాడు. ఉపాసినీ మహారాజ్ జన్మదినోత్సవ వేడుకలు చూద్దామని మెహెరాబాద్‌కి వచ్చాడు. మండుటెండలో నిలబడి మండలి వారు ప్రసాదం పంచి పెడ్తుంటే చూసి ఆశ్చర్యపడ్డాడు. 'అలసటలేదా వీరికి, ఎంత సహనం. వీళ్ళు మానవమాత్రులుకారా! ఇంత వోపికగా, ఎలా పనిచేస్తున్నారబ్బా, అని ముక్కున వేలు వేసుకొన్నాడు.

బాబాతో మనసులో మాట చెప్పాడు.

'నేనయితే మీ మండలివారిలా ఎండలో నిలబడలేను. అంతసేపు ప్రసాదం పంచిపెట్టలేను, అని బాబాకి చెప్పాడు.

మండలి వారికి ఇంతశక్తి ఎలావచ్చిందని ప్రశ్నించాడు. వీళ్ళు తినేతిండి చూస్తే మామూలు తిండి. అతిసాధారణ మానవుల్లాగే బ్రతుకుతున్నారు. కానీ ఇంత వీరావేశంతో ఎలా పనిచేయగలుగుతున్నారని అడిగాడు.

మండలి శక్తికి, స్ఫూర్తికి తానే కారణమని బాబా చెప్పారు. నేను వాళ్ళకి ఆ శక్తిని అందిస్తున్నాను. ఇది ఆంతరంగికంగా జరిగే పని. కళ్ళకి కనబడదు అని బాబా పేర్కొన్నారు. ప్రభువు తన పనిని శిష్యుల చేతనే చేయిస్తుంటాడన్నారు.

నీలు మనస్సు వెన్నవంటిది. చాలా మంచివాడు. ప్రభువు మాటలు ఆతన్ని ప్రభావితం చేశాయి. మండలిలో చేరాలనిపించిందో లేదో ఆవేళ తెలియదు కానీ, కొద్ది రోజుల తర్వాత బాబా సన్నిధికి వచ్చాడు. మండలిలో చేరిపోయాడు.

మే 20వ తేదీన చాలామంది పిల్లలు స్కూలుకి ఆలస్యంగా వచ్చారు. ఎందుకో తెలుసా. వీళ్ళు ఇంటి దగ్గరనుంచి ఏకావికి స్కూలుకి రాలేదు. దారిపొడువునా ఆటలు ఆడుతూ కేరింతలుకొడుతూ టైం పట్టించుకోలేదు. మరి స్కూలుకి చేరేసరికి క్లాసులు

మొదలయినాయి. ఈ వైనం తెలిసిన బాబాకి కోపం వచ్చింది. వెంటనే శిక్ష వేశారు. ఈ పిల్లలకి రాత్రి తిండి పెట్టకండి. రేపు ప్రొద్దున టీ ఇవ్వద్దు, అని ఆదేశించారు.

**అరుపులు – కేకలు**

మర్నాడు అంటే మే 21వ తేదీన సడన్‌గా అరుపులు, కేకలు వినిపించాయి. అందరూ ఏమైందని కేకలు వినిపించిన వైపుకు పరుగెత్తారు. బాబా కూడా అటుగా కదిలారు.

మండలి మహిళల క్వార్టర్లలో షిరీన్, తెహ్మినా బొమాన్జీ, మాసాజీల వాదోపవాదాలు తారస్థాయిలో వున్నాయి. తిట్ల వర్షం కురుస్తోంది. ఇదీ అక్కడ సన్నివేశం. బాబా మండలి వారిని వెనక్కి పంపారు. తాను వాళ్ళ గొడవ పట్టించుకోలేదు. సరికదా, పిలామాయి పిల్లాడితో సరదాగా ఆడుకోసాగారు. ఆ బుజ్జబ్బాయితో తాను చంటిపిల్లవాడిలా బాబా మారిపోయారు. ఈ దృశ్యాన్ని మహిళా త్రయం చూశారు. వెంటనే వాళ్ళ నోర్లు మూతపడ్డాయి. అరుపులు, కేకలు ఆగిపోయినయి. అప్పుడు బాబా అడిగారు. "ఏమైంది?" "దేనికోసం ఘర్షణ పడుతున్నారు?" అని ప్రశ్నించారు.

దేవ దేవుని ముందే ఘర్షణ పడినందుకు సిగ్గుపడుతున్న ఆ ముగ్గురు ఏం చెప్తారు. వాళ్ళ మాటలు విని బాబా చిరునవ్వు చిందించారు. వాళ్ళు సిగ్గుతో తలవంచుకున్నారు. మళ్ళీ స్నేహితులయిపోయారు. ఇది ప్రభువు చమత్కారం.

ఆదివారం, మే 22వ తేదీన గైమాయి ( ఏరుచ్ తల్లి) కూతుళ్ళు మానూ, మెహెరూలకి పార్శీ సంప్రదాయం మేరకి నవజోత్, వేడుక జరిపింది.

ఆ వేడుక అక్బర్ ప్రెస్ భవనంలో జరిగింది. బాబా మండలివారూ బస్సులో నగర్ చేరేసరికి పూజాతంతు జోరుగా జరుగుతోంది. పార్శీ పండితుల పూజ పూర్తయాక ఆడపిల్లలు ఇద్దరి నడుములకీ బాబా 'కుస్తీ' యజ్ఞోపవేతం కట్టారు. కొత్త గాజులు తొడిగారు. నెక్లెస్ ఇచ్చారు. మంటపం నుంచి తుర్రున పారిపోయి ఆడుకోవాలనీ, పిండివంటలు తినాలనీ ఆ పిల్లలకి ఆత్రంగా వున్నా, బాబా వాళ్ళని వెంటనే వెళ్ళనీలేదు. ఇక్కడే కాసేపు కుర్చోండి అన్నారు. నా కాళ్ళు పట్టండి అన్నారు. మాను, మెహెరూ, బాబా చెప్పినట్లే చేశారు.

నవజ్యోత్ వేడుకలకు సాథే కుటుంబీకులు అందరూ వచ్చారు. వీరందరూ బాబా ప్రేమికులే. ఎవరేమనుకొంటున్నా, తూటాల వంటి మాటలతో పొడుస్తున్నా, సాథేకుటుంబం పట్టించుకోలేదు. సరికదా, బాబా బాట నుంచి వెనక్కితిరగలేదు. ఆ వేళ అక్కడికి వచ్చిన పార్శీ అతిథుల్లో చాలామందికి బాబా గొప్పతనం తెలీదు.

పైగా బాబా అంటే అదొక వెటకారం. కొంతమంది దృష్టిలో బాబా బద్ధశత్రువు. అదీ ఆనాటి అక్బర్‌ప్రెస్ కథ.





మే 23వ తేదీన ఆశ్రమ పాఠశాల్లో వో మార్పు జరిగింది. ప్రిన్సిపాల్ గదికి ఎదురుగా బాబాకి సీటు ఏర్పాటయింది. ఈ స్కూల్లో పాద్రీ గుజరాతీ మాస్టరుగా పని చేస్తున్న సంగతి పాఠకులకి తెలుసుకదా. గుజరాతీ పాఠాలు చెప్పడంలో పాద్రీకి సహాయం చేయమని ఛార్జీని బాబా ఆదేశించారు. స్కూలు లైబ్రరీలో చాలా పుస్తకాలని రుస్తుం డొనేట్ చేశాడు. కొన్ని పుస్తకాలని కూడా తెప్పించారు. ఆ వేళ పుస్తకాలని బాబా పొందికగా సర్దారు. పెద్ద ఆదీ, అతని తండ్రి ఖాన్ సాహెబ్ సాయంత్రం వచ్చారు. వస్తూ వస్తూ ఏం తెచ్చారో తెలుసా! బోలెడంత ఐసుక్రీమ్ తీసుకొచ్చారు. మండలి వారి ఆనందానికి ఆవేళ అవధులు లేవు.

మే నెల ఎండాకాలం. ఎక్కడచూసినా నీటికి కటకటే. యావత్తు అహ్మద్‌నగరు జిల్లాలో కరువు తాండవిస్తోంది. ప్రతిరోజూ ఎందరో బాబా దగ్గరకి వస్తున్నారు. తమ గోడు వెళ్ళబోస్తున్నారు. "మా పొలాలు ఎండిపోయినాయి. బావులు ఇంకిపోయాయి. వర్షాలు కనికరించు బాబా," అని ప్రార్థిస్తున్నారు.

మే 25వ తేదీన వర్షాభావం గురించి మాట్లాడుకొంటుంటే, బాబా వోమాట అన్నారు.

"వందమంది బ్రాహ్మణులు మెహెరాబాద్‌కి వచ్చి, నన్ను స్తుతిస్తే, మంచి వర్షాలు కురిపిస్తాను. అందరూ సంతోషిస్తారు, అన్నారు. ఇలా చేస్తే బాగుంటుందా అనే ధర్మ సందేహం లెవలెత్తారు మండలివారు కొందరు.

ఇదేదో ప్రచారం అనుకోరూ అని అడిగారు.

బాబా దైవత్వాన్ని నలుగురికీ తెలియజేసేందుకు ఇదొక ఎత్తుగడన్న విమర్శ రావచ్చని మిగిలినవారు అన్నారు.

మండలివారు తర్జన భర్జన పడుతుంటే బాబా ఇలా స్పందించారు.

"నేను ఇక్కడికి వందమంది బ్రాహ్మణులని రమ్మనడం ఏదో ప్రచారం కోసం కాదు. ఎవర్నో ఛాలెంజిచేద్దామని అసలేకాదు.

సద్గురువులు ఎవర్ని ఛాలెంజ్ చేయరు.

వాళ్ళకు ప్రచారం అక్కర్లేదు. మరి నేను బ్రాహ్మణులని ఎందుకు పిలిపించమన్నానంటే వాళ్ళలో దైవీ ప్రేమబీజం నాటాలన్నది నా సంకల్పం.

వాళ్ళలో భక్తి నిష్ఠలు పెంచాలన్నది నా అభిమతం. ఆధ్యాత్మిక మార్గంలో వెళ్ళాలన్న తపన వాళ్ళకు కలిగించాలని కూడా అనుకొంటున్నాను, అని బాబా చెప్పారు.

ఋషులకి ప్రకృతిపై అధికారం చెలాయిస్తారని వాళ్ళకి నమ్మకం కుదిరితే, దివ్య జ్ఞానులపట్ల వాళ్ళకి గౌరవం పుట్టుకువస్తుంది. ఋషులనీ, సద్గురువులనీ సందర్శించి తరించాలన్న తపన కలుగుతుంది. ఇందుకనే వందమంది బ్రాహ్మణులని నా దగ్గరకి

తెమ్మాన్నానుతప్ప, మరెందుకూ కాదు", అని బాబా వివరించారు.

బాబా ఇంతగా చెప్పినా, కొంతమంది మండలి వారిని అనుమాన పిశాచం వదలిపెట్టలేదు. బాబా వారి ఉన్నతాశయం, పామరులకి అర్థంకావు సరికదా, ఇదొక కొత్త ఎత్తుగడ, సంచలనం సృష్టించి బాబా నామవ్యాప్తి చేయాలనుకొంటున్నామని వ్యాఖ్యానిస్తారని అన్నారు.

వీళ్ళు ఇలా అన్నారు అంటే, వాళ్ళకి బాబాపై విశ్వాసం సన్నగిల్లిందనికాదు.

బాబా ప్రతి మాటపైనా మాకు పూర్తి నమ్మకం వుంది. కానీ లోకం దృష్టి కూడా పట్టించుకోవాలికదా అన్నది వాళ్ళవాదన.

సరే, వీళ్ల వాళ్ళ వాదన విన్నాక, బాబా సరే మీ ఇష్టం, అన్నారు. ఆ ప్రకారంగా వంద బ్రాహ్మణుల స్తుతికి తెరపడింది.

## పాద్రి తపన

వర్షం కోసం పాద్రి అల్లాడిపోతున్నాడు. విపరీతమైన ఎండ, భరించలేని గాలి దుమారాలని తట్టుకోలేక పోతున్నాడు. సడన్‌గా వో ఆలోచనవచ్చింది. కొత్తగా ధుని వెలిగిస్తే ఎలా వుంటుంది? గతంలో ధుని వెలిగించగానే వర్షాలు పడ్డాయికదా, మరి ఇప్పుడు ఆ పాత ధునిని పూడ్చేసి ఇంకొక ధునిని వెలిగిస్తే వర్షాలు రాకపోతాయా? ఈ ఆలోచన. రావటమే తరువాయి కొత్త ధునికి అనుమతించమని ప్రాధేయపడ్డాడు.

బాబా వెంటనే ఇలా స్పందించారు.

"బ్రాహ్మణులు వస్తేరాని, రాకపోతే పోనీ. జూన్ ఎనిమిదవ తేదీ నుంచి వర్షాలు కురుస్తాయి" అని ప్రకటించారు.

ఎనిమిదో తేదీకా?

ఇంకా అంత ఆలస్యమా? ఎందుకు బాబా అని పాద్రీ ఎదురు ప్రశ్నవేశాడు.

ఎండలు మాడ్చేస్తున్నాయి. కాబట్టి జూన్ ఒకటవ తేదీ నుంచి వర్షాలు కురిపించమని ప్రార్థించాడు.

సరే, నీ మాట ఎందుకు కాదనాలి. జూన్ ఒకటవ తేదీ నుంచే వర్షాలు పడతాయిలే, అని బాబా అభయం పట్టారు.

ఒకవేళ జూన్ ఒకటవ తేదీనా వర్షం పడకపోతే?

"పాత ధుని పగలగొట్టండి. కొత్త ధునిని కట్టండి", అని బాబా చెప్పారు. అయితే ఆ అవసరం రానేలేదు. మే 28వ తేదీన్నే వర్షం పడింది. ధారపోతగా ఇరవై నిముషాలసేపు వర్షం కురిసింది.





మే 26వ తేదీ రాత్రి జోపిడీకి బాబా తిరిగి వచ్చారు. నిద్ర పోతున్నారేమో అనుకొంటుటే, మాసాజీని పిలిచారు. "ఏమిటి? చప్పుడు అవుతోంది? వినలేదా?". అని అడిగారు.

పాపం అతగాడు నీళ్ళు నమిలాడు.

నేనేమి చప్పుడు వినలేదన్నాడు.

బహుశా రోడ్డుమీద జనం అడుగుల చప్పుడు మీరు విన్నారేమో అన్నాడు.

మాసాజీ మాటలని బాబాతోసిపుచ్చారు.

'నువ్వు వెళ్ళి చూసిరా?', అని అన్నారు.

మాసాజి బయటకు తొంగి చూశాడు. కళ్ళకు కనిపించిన దృశ్యం అతన్ని "హవ్వా!" అంటూ ముక్కున వేలువేసుకొనేలా చేసింది.

ఇంతకీ మాసాజీ ఏంచూశాడు మహాశయా! మామిడిపళ్ళు దొంగతనం.

దొంగలు ఎవరు?

పాద్రి, విష్ణు, జాల్, చీకటిలో ఎవరూ చూడరన్న ధీమాతో ఆ ముగ్గురు మామిడిపళ్ళ బుట్టపై పడ్డారు. మెస్ క్వార్టర్లలో వుందీ బుట్ట. మాసాజీ అడగుల చప్పుడువింటూనే, ముగ్గురూ కాలికి బుద్ధి చెప్పారు.

ఈ మాట బాబా చెవిని వేస్తే, ఆయన పకపకా నవ్వారు. ఈ రెండు కాళ్ళ పిల్లులు మళ్లీ తిరుగుతున్నాయన్న మాట అన్నారు. మళ్ళీ అంటే? గతంలోనూ వీరీపనిచేశారా?

ఆ! అక్షరాలా!

ఇలాంటి పనేచేశారు.

అప్పుడు కూడా మామిడి పళ్ళుదొంగతనం చేస్తూ పట్టుబడిపోయారు.

పాపం! కదూ!

## షెండీయాత్ర

రేపు శుక్రవారం మే 27వ తేదీ సరదాగా షెండీ విహారయాత్రకి వెడదామా అన్నారు బాబా.

మండలివారు సై అన్నారు.

నగర్‌కి ఆరుమైళ్ళ దూరంలో వుంది ఆవూరు.

చిన్న వూరే కానీ వాతావరణం ఆహ్లాదకరంగా వుంటుంది.

కాసేపు అక్కడ విశ్రాంతిగా గడుపుదాము అని బాబా అన్నారు.

షెండీ గ్రామ పెద్దకి బాబా తెలుసు. మా వూరు తప్పకరా అని బాబాని ఎప్పుడో ఆహ్వానించాడు.

బోర్కర్ నడుపుతున్న శరణాలయం – అనంతాశ్రమం– శాఖా ఆ వూళ్ళోనూ వుంది.

శుక్రవారం నాడు బాబా వారూ, మండలివారూ ట్రాక్టరులో అహ్మద్‌నగర్ రైల్వేస్టేషను చేరారు. బాబూసైకిల్ వాలా, బైలీ అప్పటికే అక్కడున్నారు. అందరూ కలిసి షాహనే ఇంటికివెళ్ళి బ్రేక్‌ఫాస్ట్ చేశారు.

షెండీకి బయలుదేరారు.

ముందు బాబా, మండలి ఎక్కిన ట్రాక్టరు కదిలింది. దాని వెనుక గుర్రపుబళ్ళలో బోర్కర్, షాహనే, రాయా, నౌసేర్వాన్, మరి కొందరు నగర్ భక్తులు షెండీ ప్రయాణం చేశారు.

షెండీ గ్రామపెద్ద పటేల్ ఇల్లు చెట్లమధ్యన దర్శనమిచ్చింది. మే నెల ఎండలు అక్కడ కన్పడటం లేదు.

ఎంతో చల్లగా వుంది.

సన్నిహిత శిష్యులతో బాబా ఏకాంతంగా గడపడానికి ఆ ఇల్లు అనువైన చోటనిపించింది.

తన రాకని గోప్యంగా వుంచమని నగర్ నుంచి బయలుదేరటానికి ముందే బాబా పటేల్‌ని హెచ్చరించారు. తానెవరికీ దర్శనం ఇవ్వనని స్పష్టంగా చెప్పారు. కానీ, బాబా షిండేలో అడుగుపెట్టిన కాసేపటికి బిలబిలా వూరంతా తరలివచ్చింది. బాబా దర్శనం కోసం తపించసాగారు. “నా మాట పటేల్ ఖాతరు చేయలేదు. అందుకే ఇలా జరిగింది” అని అంటూ బాబా కూర్చొన్న చోట నుంచి లేచి నిలబడ్డారు ‘మీరు వెళ్ళి ట్రాక్టరు ఎక్కండి’. అని మండలి వారిని ఆదేశించారు.

పటేల్ ఖిన్నుడయ్యాడు.

“తప్పయిపోయింది. క్షమించు, బాబా”, అని ప్రాధేయపడ్డాడు.

అంత కోపంలోనూ బాబా అతని మనస్సు నొప్పించలేదు” నీ ఇంటికి వచ్చాను. ఈ చోటు పావనమయింది. ఇంతకంటే నీకేమి కావాలి. మరోసారి వస్తాలే. దిగులు పెట్టుకోకు, అని వోదార్చి, ట్రాక్టరు ఎక్కారు. వో మైలుదూరం వెళ్ళేసరికి బోర్కర్, షాహనే ప్రత్యక్షమయ్యారు. జట్కాబండిలో ఆఘమేఘాలమీద వచ్చారు. ఇద్దరికీ అక్షింతలు వేశారు బాబా. “నేనేం చెప్పాను మీకు. మీరు చేసింది ఏమిటి”. పటేల్ ఇంటిలో నేను వున్నంత వరకూ బయటవాళ్ళెవరూ రాకూడదని చెప్పానా? లేదా! అయినా మీరు ఏం చేశారు. నా ఆదేశాలని తుంగలోకి తొక్కారు. ఏమైంది మీకు అని నీలదీశారు.





‘సారీ’, చెప్పాడు. బోర్కర్. ‘క్షమించు’ తప్పయిపోయిందన్నాడు.

“మీరు ‘వూ’ అంటే షెండీ వెళ్ళి పటేల్‌తో మాట్లాడుతాను. మీరు కోరిన రీతిలో ఏర్పాట్లు చేయిస్తాను.

మిమ్మల్ని ఎవరూ ఇబ్బంది పెట్టకుండా జాగ్రత్తలు తీసుకొంటాను, అన్నాడు.

బాబా ‘సరే’ అన్నారు.

అతను వెంటనే షెండీ వెళ్ళి ఏర్పాట్లు చేసివచ్చాడు. అప్పటి దాకా బాబావారు మండలివారూ అక్కడే చెట్టు క్రింద కూర్చొన్నారు.

మరి వెడదామా, బాబా అని బోర్కర్ అనగానే బాబా వారు ‘వూ’ అన్నారు.

అందరూ షెండీ వాపసువచ్చారు.

గమ్మత్తు ఏమంటే, ఆవేళ ఉదయం షెండీ రాగానే రుస్తుం ట్రాక్టరుని వెనక్కి పంపాలనుకొన్నాడు.

ఈ మాటే బాబాతో చెప్పాడు.

సాయంకాలనికి రమ్మని డ్రైవరుకు చెప్తానన్నాడు.

కానీ బాబా మాత్రం వొప్పుకోలేదు.

ట్రాక్టరుని ఇక్కడే వుండనీయమన్నారు బాబా.

ఏపని ఎందుకు చేస్తారో ఎవరికీ తెలీదు.

బాబా ప్రతిపని వెనుకా ఏదో ఒక కారణం వుంటుందని ఆ రోజు మరోసారి స్పష్టమైంది.

సరే, షెండీకి తిరిగి వచ్చాక, బాబా సరదాగా గడిపారు. 11 గంటల వరకూ మండలివారితో పేకాట ఆడారు. లంచ్‌చేశాక, ఢాకే, మనేకర్‌లతో కాసేపు గోలీలు ఆడారు. ఆ సరదాలో బాబా వో మాట అన్నారు చూశారా! గమ్మత్తు, అవతారుడు భూమిపై జన్మించాడు. అవతారవ్యక్తీకరణ త్వరలో జరగబోతోంది. అంతటి విశిష్ట అవతారమూర్తి మీతో ఇప్పుడు గోలీలు ఆడుతున్నాడు. చిత్రంగా లేదూ, అన్నారు.

ఆ తర్వాత మండలితో గిల్లీ–దండా (గోటీ–బిళ్ళ) ఆడారు. గంటకి పైగానే ఆట సాగింది. ఇంతసేపూ పటేల్ ఇంటి కేసి ఎవరైనా వస్తే వొట్టు. అంతగా పకడ్బందీ చేశాడు పటేల్. కానీ తిరుగు ప్రయాణానికని బాబా ట్రాక్టరుకేసినడుస్తుంటే, జనం వచ్చి పడ్డారు. “మేము బాబా దర్శనం చేయాల్సిందే”, అంటూ ముందుకు తోసుకువచ్చారు. ప్రొద్దుటిలా ఈసారి బాబా కోపపడలేదు. అందరికీ దర్శనం ఇచ్చారు. హమ్మయ్య అని పటేల్ వూపిరి తీసుకొన్నాడు. మెహెరాబాద్‌కి బయలుదేరుతూ, బాబా పటేల్ భుజం

తట్టారు. 'మంచి ఏర్పాట్లు చేశావు. చక్కని ఆతిధ్యమిచ్చావు,' అని మెచ్చుకొన్నారు. ప్రసాదం చేతిలో పెట్టారు. మహాద్భాగ్యం అంటూ, కళ్ళకు అద్దుకొని, పటేల్ నోటిలో వేసుకొన్నాడు.

భావూ సాహెబ్ వంజెరికూడా షెండీలోనే వుంటున్నాడు. అతను తెలుసుకదా, బాబా పాటలు చక్కగా పాడతాడు. మెహెరాబాద్‌కి వచ్చి బాబా దర్శనం చేసుకొంటూ వుంటాడు.

మండలివారితో కలిసి బాబా వంజెరి ఇంటికి వెళ్ళారు. ఇంటి ముందు ట్రాక్టరు ఆపించి పటేల్‌కోసం బాబా కబురు పంపారు. అతని ఆనందానికి పట్ట పగ్గాలు లేవు. అతనురాగానే, లోపలికి రమ్మన్నారు.

వెంట తీసుకు వెళ్ళారు.

పటేల్ సంతోషానికి అవధులులేవు.

పటేల్ వచ్చేలోపల బాబా వో కొత్త సంగతి చెప్పారు.

ఆ వేళ ఉదయం ఆడిన పేకాట సంగతి గుర్తు చేస్తూ, బ్రహ్మైక్యం సిద్ధించేంతవరకూ గడిపే జీవితాన్ని పేకాటతో పోల్చారు.

పేకాడుతూంటే గెలుపు వరిస్తే ఆనందంతో పొంగిపోతాడు మనిషి.

వోటమి చవిచూస్తే కృంగిపోతాడు.

పేకాటలో లీనమయిన కాసేపూ ప్రపంచాన్ని మనిషి మరచి పోతాడు.

మరి పేకాట మానేసిన తర్వాత ఏముంది?

మళ్ళీ మామూలు ప్రపంచంలో పడతాడు. జీవితం ఆటుపోట్ల మధ్య పేకాట సంగతే గుర్తుకు రాదు. పేకముక్కలు చేతిలో నాట్యం చేస్తుంటే గెలిచినప్పుడు కల్గిన గర్వం, వోడిపోగానే కలిగే ఆ దిగులు, ఆటలో ప్రత్యర్థి ఏ ముక్కలు వేస్తాడనన్న ఆదుర్దా, తీసిన ముక్క సరైనది వస్తుందో రాదో నన్న భయం, అన్నీ మరిచిపోతాడు.

ఇది మానవనైజం.

పరమాత్మ స్వరూపలకి జీవితం అన్నా, ప్రపంచపు ఉనికి అన్నా వో పేకాట అనిపిస్తుంది ప్రాపంచికంగా గెలుపు, వోటమి, సంతోషం, దుఃఖం వారికి పట్టవు. అసలు ఆ భావోద్వేగాలకి వాళ్ళ దృష్టిలో ఏమాత్రం విలువలేదు. మీరు పేకాడినప్పుడు లోనయ్యే అనుభూతులు ఎంతసేపువుంటాయని. కాసేపే కదా!

పరమాత్మ స్వరూపులకి గెలుపు, వోటమి, సంతోషం, దుఃఖం అనే ప్రాపంచిక అనుభూతులుకూడా అంతే!"

ఇలా ప్రాపంచిక జీవిత పరిమితులని బాబా వివరిస్తుంటే, పటేల్ ఆదరాబాదరాగా వచ్చాడు.





పటేల్ మంచితనాన్ని బాబా దృష్టికి బోర్కర్ తెచ్చాడు.

ఇతను మంచివాడు బాబా.

ఆధ్యాత్మిక దృక్పథం వున్నవాడు అని చెప్పాడు.

బాబా చిరునవ్వు నవ్వారు.

నాకు తెలుసు పటేల్ సంగతి అన్నారు.

మంచి దైవభక్తుడని మెచ్చుకొన్నారు. మంచివాడు కాబట్టేకదా, పిలవగానే వస్తానన్నాను. మాట ప్రకారం ఇంతదూరం వచ్చాను అని అన్నారు.

పటేల్ వంటి వారు డంబాలకిపోని భక్తులు, వీళ్ళంటేనే నాకు ఎక్కువ ఇష్టం.

డాబూ, దర్పం, ధనం వున్న వాళ్ళకంటే, పటేల్‌వంటి వారంటేనే నాకు మక్కువ ఎక్కువ, అని బాబా చెప్తుంటే, పటేల్ మరింత భక్తితో బాబాకి నమస్కరించాడు.

వంజరి అతిధులకి బ్రహ్మరథం పట్టాడు. అతనికుటుంబంతో కాసేపు గడిపి, బాబావారు, మండలివారు మెహెరాబాద్‌కి వాపసు వచ్చారు. ఆ ప్రకారంగా ఆ శుక్రవారం గడిచిపోయింది.

జూన్ 1వ తేదీన బాబా ఆరంగావ్‌కి వెళ్ళారు. ఆ వేళ వలూ పవార్ కూతురు పెళ్ళి. మండలి మహిళలతో కలిసి వుండేది వలూ. ఆరంగావ్‌నుంచి అంతటి అదృష్టం పొందిన మహిళ ఆమె వొక్కతే. మరి ఆమె కూతురి పెళ్ళికి బాబా వెళ్ళటంలో ఆశ్చర్యం లేదు. బాబాని వూరేగింపుగా ఆరంగావ్‌కి తీసుకువెళ్ళారు. పెళ్ళికి చాలా మంది బంధుమిత్రులు వచ్చారు.

పెళ్ళి బాగా అట్టహాసంగా జరిగింది. పెళ్ళి భోజనాలయ్యాక బాబా మెహెరాబాద్‌కి వచ్చేసారు. ఆరంగావ్ నుంచి బయలుదేరేముందు వో మాట చెప్పారు. వలూ భక్తి నన్ను పెళ్ళికి వచ్చేలా చేసింది అన్నారు.

అంతటి గొప్ప భక్తురాలు కావటం వల్లనే ఆంతరంగిక మహిళా వర్గంలో వలూకి బాబా స్థానం కల్పించారు.

మధ్యాహ్నం సాథా కుటుంబం బాబా దర్శనానికి వచ్చారు.

వస్తూ వస్తూ వెంట గైమాయి భర్తని కూడా తీసుకువచ్చారు. ఆయన పేరు బెహ్రాం దోరాబ్ జెస్సావాలా.

అందరూ ఆయన్ని పాపా జెస్సావాలా అని పిలుస్తుంటారు.

ఋషులు ఎవరు, ఎలావుంటారో బాబా వివరించారా వేళ.

హజరత్ బాబజాన్ గొప్ప విశిష్ఠ వ్యక్తి అన్నారు.

ఇది ఎలా చెప్పగలరు?

ఈ అనుమాన నివృత్తికి అన్నట్లు, బాబా వో సంఘటన గుర్తు చేశారు.

బాబాజాన్‌కి రెండువేళ్ళు లేవు. అవి ఎందుకు పోయాయో మీకు తెలుసా?

పురుగులు తినేశాయి ఆరెండు వేళ్ళని. ఇది ఎలా జరిగిందని అంటే, వ్రేళ్ళకి గాయమయింది. మందుతీసుకోలేదు. వైద్యం చేయించకపోతే ఏమవుతుందో తెలుసుకదా.

పురుగులు పట్టాయి. పొరపాటున పురుగులు క్రిందపడితే, బాబాజాన్ ఏం చేసేదో తెలుసా? వాటిని పట్టుకొని మళ్ళీ పుండుపై వేసేది.

అవి ఎంత బాధపెట్టేవో ఆ మహాతల్లిని.

కానీ ఏమీ పట్టించుకొనేదికాదు.కావాలని బాబాజాన్ ఎంత బాధపడేదో?

ఎంతగా బాధ భరించేదో. ఏది ఏమైతేనేం, రెండు వేళ్ళు పురుగులపాలిట పడ్డాయి.

ఇప్పుడు నేను కూడా బాబాజాన్‌లా చాలా బాధని కావాలని అనుభవిస్తున్నాను. నా నోటిలో బాగా కట్ అయిది.

బాగా నెప్పిపెడుతోంది. ఐనా నాకు ఫరవాలేదు. నేను పట్టించుకోవటంలేదు.

దుర్భర వేదన పడుతూ కూడా ఋషులు సంతోషంగా ఆనందంగా వుంటారు, అని బాబా శెలవిచ్చారు.

జూన్ ఒకటవతేదీ నుంచి మెహెరాశ్రమ పాఠశాలలో పర్షియన్ భాష కూడా బోధించసాగారు. ఈ బాధ్యత రుస్తుంపైనా, రావ్ సాహెబ్ పైనా పడింది. రోజూ మూడుగంటలు పర్షియన్ పాఠాలు రుస్తుం చేస్తే, రావ్ సాహెబ్ గంట క్లాసు తీసుకొనేవారు.

మర్నాడు అంటే జూన్ 2వతేదీ నుంచి ధాకే సెలవు పెట్టాడు.

పెళ్ళి కుదిరింది. పదిరోజులు శెలవు కావాలన్నాడు. బాబా శలవు మంజూరు చేశారు. మరి ధాకే పని ఎవరు చేస్తారు? స్కూలు నిర్వహణ బాధ్యతనెవరికి అప్పగించాలి?

షాహనే మామయ్య తనకి తెలిసిన **'ఫడ్కే'** అన్న బ్రాహ్మణుడిని తీసుకువచ్చాడు. సరే, ధాకే వచ్చేవరకూ అతనిలా స్కూలు పనులు చూడమన్నారు.

అతను జూన్ రెండవతేదీ నుంచి పనికి వచ్చాడు.

ఆవేళ ఉదయం 10 గంటలకి పండోబా రామకృష్ణ గీతే మధ్య మాటా మాటా పెరిగింది. వీళ్ళిద్దరూ టీచర్లు.





మన భారతీయ సంప్రదాయం గొప్పదని పండోబా అభిప్రాయం.

ఇంగ్లీషు వాళ్ళ చదువులు దండగా అంటాడతను.

టైలర్ కొడుకు, తండ్రిలా దర్జీ పని నేర్చుకొంటాడు.

చెప్పులు కుట్టేవాడి కొడుకు తండ్రి వృత్తిలో స్థిరపడతాడు.

ఇది ఎంత మంచి ఏర్పాటో అని పండోబా వాదనని గీతే ఖండించాడు.

ఆంగ్లేయుల విద్యా విధానం వల్ల మనకి వచ్చిన నష్టం లేదు సరికదా, మనదేశం ఎంతగానో లాభపడిందని అతను వాదిస్తున్నాడు.

వీరి వాదోపవాదాలు బాబా చెవినపడ్డాయి.

వెంటనే ఇలా స్పందించారు. "చదువు ఎప్పుడూ మంచిదే.

చదువుకొంటే ఎన్నో ప్రయోజనాలున్నాయి.

ఆ చదువు ఎంతలోపభూయిష్టంగా వున్నా , అయోగ్యంగావున్నా, ఫరవాలేదు.

అజ్ఞానం, అవివేకం కంటే వానాకాలపు చదువు అయినా మంచిదే. చదువు వల్ల అన్నివేళలా లబ్దిదొరక్కపోవచ్చు. ఐతేనేం. చక్కటి మనోశిక్షణ లభిస్తుంది.

చదువువల్లనే మనవాళి శ్రేయస్సును ఆశిస్తూ కదలగలుగుతారు. ప్రగతిపథంలో మరో అడుగువేస్తారు.

అందువల్లనే, చదువు మంచిదని, చదువువల్ల మేలు జరుగుతుందనీ నేను నిరాఘాటంగా పదేపదే చెప్తున్నాను.

ఈ మాట ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్తాను.

ఎక్కడైనా సరే అంటాను అని చదువు ప్రాశస్త్యం గురించి విస్పష్టంగా చెప్తాను.

చదువు వ్యవస్థ లోపభూయిష్టం అయితే కావచ్చు. మంచిది కాకపోయినా కాకపోవచ్చు. వ్యవస్థ మంచిదికాదని చదువుని తిట్టిపోయకండి, అని బాబా పండోబా, గీతేలకి హితవు చెప్పారు.

జూన్ 3వ తేదీ రాత్రి మెహెరాబాద్‌కి పెట్రోమాక్సు దీపం వచ్చింది. పెట్రోమాక్సు వెలిగిస్తుంటే మండలివారు, స్కూలు పిల్లలు ఆనందంతో చప్పట్లు కొట్టారు. శుభసమయం అంటూ కొబ్బరికాయ కొట్టారు. ఇంతలో గాలి గట్టిగా వీసింది. కొత్త దీపం. జాగ్రత్త అని, రావ్ సాహెబ్‌ని బాబా హెచ్చరించారు. పెట్రోమాక్సు దీపానికి ఏమైనా జరిగిందో, నేను ఎక్కడికో గుర్తు తెలియని చోటకి వెళ్ళిపోతాను, జాగ్రత్త అన్నారు. రావ్ సాహెబ్ బుర్రవూపాడు. జాగ్రత్తలు పాటిస్తానన్నాడు.

***(సశేషం)***

# మద్దుల వారి మెహెర్‌దర్శిని

ఈ సి.డి. క్రొత్తదేమీకాదు. 2007 జనవరి 31న అవతారుని అమరతిథి రోజున, మెహెరాబాద్‌లో బాబా ప్రేమికులందరి సమక్షంలో ట్రస్టు ఛైర్మన్ భావుజీ ఈ సి.డి.లను అవిష్కరించారు. ఈ సరికి కొన్ని వేలమంది బాబా ప్రేమికులు ఈ సి.డి.లను చూసి ఆనందించారు. అవతారుని సంక్షిప్త జీవిత చరిత్రను ప్రతిబింబించే రీతిలో మెహెర్‌దర్శిని సిడిలు రూపొందించారు.

మెహెర్‌బాబా జన్మించిన పూనే నగరంలోని సశూన్ ఆసుపత్రి నుండి, మెహెరాబాద్, మెహెరాజాద్‌- లలో అవతారుని అనేక విశ్వకార్యక్రమాలను విశేష రీతిలో చిత్రీకరించిన అరుదైన సి.డి. మద్దుల వారి మెహెర్ దర్శిని.

అవతారుని జీవితచరిత్ర గురించి క్లుప్తంగా తెలుసుకోవాలనుకునే వారందరికీ - మెహెర్‌దర్శిని చక్కని కరదీపిక. సి.డి.లో స్పష్టమైన బ్యాక్‌గ్రౌండ్ వాయిస్, మ్యూజిక్ రికార్డింగ్ మిక్సింగ్ జరిగింది. ఎడిటింగ్ - సౌండ్ రికార్డింగ్, పిక్చర్ క్వాలిటీ అత్యంత ఆధునిక శాస్త్రీయ పద్ధతిలో అందరినీ ఆకట్టుకునేలా వుంది. ఈ సిడిని ఇంతవరకూ చూసి వుండని తెలుగు బాబా ప్రేమికులు చాలా తక్కువేనని చెప్పొచ్చు. ఐతే, అవతారుని నామవ్యాప్తికి కృషి చేస్తున్న వారు, ఇంతవరకూ ఈ సి.డి.ని చూడని బాబా ప్రేమికులు తగిన విధంగా స్పందించడం తక్షణావసరం. ప్రతి బాబా ప్రేమికుని ఇంటా వుండి తీరాల్సిన సి.డి ఇది. ఈ అపురాపాన్ని బంధుమిత్రులకు బహుమతిగా ఇవ్వాలనుకోవడం మరీ మంచిది. పాశ్చాత్య బాబా ప్రేమికులు మరి ఇతరుల కోసం మెహెర్‌దర్శిని సిడిని ఇంగ్లీషు వ్యాఖ్యానంలో కూడా విడుదల చేశారు. మెహెరాబాద్, మెహెరాజాద్‌లలో గత మూడు దశాబ్దాలు పైగా బాబా సమాధి దర్శనార్థం వెళ్ళేవారు కూడా నేటి వరకూ వారికి తెలియని కొన్ని ప్రదేశాలు - విశేషాలను శ్రీమతి వసంత బాల చిత్రీకరించి, బాబా ప్రేమికలోకానికి ఎనలేని సేవ చేశారు. ఇందుకు మద్దుల దంపతులు అభినందనీయులు. సి.డి. వెల రు.50/-. **ప్రాప్తి స్థానం:** మద్దుల వసంత బాల, మెహెర్ పెయింట్స్, 9-20-54/సి, మెయిన్ రోడ్, రాజమండ్రి-533010, ఫోన్:0883-2463646 సెల్: 9866134060.

## జీవిత సభ్యులు - వివరాలు

2008 సెప్టెంబరు సంచికలో నేటి వరకూ జీవిత సభ్యత్వం చెల్లించిన ప్రేమిలందరి వివరాలు, వారు చెల్లించిన నగదు విషయాలు ప్రత్యేక అనుబంధంగా ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించండి. అలాగే, శ్రీ ఎం.ఆర్. ధాకే ఫాల్కర్ గురించి పాఠకులకు ఏమాత్రం అవగాహన ఉందో సెప్టెంబర్ సంచిక ప్రత్యేక శీర్షికతో సరిపోల్చవల్సింది.





# మెహెర్‌స్థాన్ ద్వితీయ వార్షికోత్సవం

**-సంచారి**

మెహెరస్థాన్, కొవ్వూరు ద్వితీయ వార్షికోత్సవం ఎంతో వేడుకగా జూలై 27 ఆదివారం జరిగింది.

మెహెరాబాద్ నుంచి ట్రస్టుసభ్యులు శ్రీ జాల్ దస్తూర్, శ్రీమతి డాలీ దస్తూర్, శ్రీధర్ కేల్కర్, శ్రీ ప్రతాప్ ఆహిర్, శ్రీ కె.కె.శ్రీవాత్సవ, శ్రీ ఎన్.బి. థాడే, శ్రీ జిల్‌పిల్‌వార్ మాధవరావ్ తదితరులు విచ్చేసారు. మెహెర్‌బాబా సందేశాలు అవతారుని సేవలో తమ అనుభవాలు వారు వివరించారు. రాష్ట్రం నలుమూలల నుండి అన్ని జిల్లాల నుండి బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బాబా ప్రేమికులు సుమారు 1500 పైగా ఈ సహవాస్‌లో పాల్గొన్నారు. శ్రీ బి.రామక్రిష్ణయ్య కార్యక్రమాన్ని రసవత్తరంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జాల్.పి.దస్తూర్ మాట్లాడుతూ ఆనాడు 1963లో మెహెర్‌బాబా తనను మెహెరస్థాన్ ప్రారంభోత్సవానికి వెళ్ళమని ఆదేశించారు. కానీ, నా వ్యక్తిగత కారణాల రీత్యా ఆనాటి కార్యక్రమానికి హాజరు కాలేకపోయాను. ఈ విషయమై బాబాకి చాలా కోపం వచ్చింది. ప్రస్తుతం వై.ఎస్.రావ్ ఎప్పుడు పిలిస్తే అప్పుడు, బాబా ఆజ్ఞగా భావిస్తూ ఇక్కడ జరిగే అన్ని ముఖ్యమైన కార్యక్రమాలకు తప్పకుండా

హాజరవుతున్నానన్నారు.

మెహెర్‌బాబా తన ప్రేమికులు ఎవరైనా తప్పుచేస్తే క్షమించి వదిలేయడమేకాదు వారు చేసిన తప్పిదాలను పూర్తిగా మరిచి పోవాలనేవారని" జాల్ దస్తూర్ తన ప్రసంగంలో వివరించారు.

స్టార్ టీవీలో "మానో-నామానో" పేరిట ఒక చక్కని కార్యక్రమం ప్రసారం చేస్తున్నారు. ఐతే, ఈ కార్యక్రమంలో అవతార్ మెహెర్‌బాబా సమాధి దర్శించుకున్నవారికి - మెహెర్‌బాబా గొప్ప మహత్యాలు చేస్తున్నారని టీవీ కార్యక్రమం ప్రచారం చేస్తోంది. మెహెర్‌బాబా మహత్యాలు ఏమీ చేయరు. ఆ ప్రచారం అవాస్తవం. ఈ విషయమై బాబా ప్రేమికులు సయితం స్పందించి, సంబందిత సంపాదకునికి లేఖ రాయాలని జాల్ దస్తూర్ అన్నారు.

బాబా కార్యక్రమాలు చేపట్టడానికి యువతరం ముందుకురావాలని పిలుపు ఇచ్చారు. భవిష్యత్తులో మహాకరువు వస్తుందని, ఐనా తన ప్రేమికులకు అన్నవస్త్రాలకు ఎటువంటి లోటు వుండదని మెహెర్‌బాబా ప్రకటించినట్లు జాల్ దస్తూర్ గుర్తు చేశారు.

శ్రీమతి డాలీదస్తూర్ మాట్లాడుతూ అందరూ "జై మెహెర్‌బాబా" అని గట్టిగా నినాదాలు ఇవ్వమన్నారు. 'జైబాబా' అని సంబోదించుకునే

# మెహెరస్థాన్

మెహెరస్థాన్‌లో మెహెరుడు అద్వితీయ ప్రేమతో వెలుగులు విరజిమ్ముతున్నాడు. ఇక్కడి అవతారుని కాంశ్య విగ్రహానికి చక్కని మెరుగులు దిద్దారు. మెహెరస్థాన్ ప్రార్థనా ప్రాంగణమంతా అనేక రిపేర్లు చేపట్టి- చక్కని పెయింటింగ్‌లు చేయించారు. పరిసరాలు ఎంతో పరిశుభ్రంగా వున్నాయి. మెహెరస్థాన్ ప్రాంగణంలో ఉత్తరదిక్కులోని ఖాళీ స్థలంలో ఫల-పుష్ప మొక్కలతో ఉద్యానవనాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

దశాబ్దకాలం క్రితం కంటే మెహెర్‌స్థాన్‌లో నేడు గణణీయమైన మార్పు కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మెహెరస్థాన్ పరిసరాలలో, ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలలో వచ్చిన మార్పు- అనూహ్యం- అద్వితీయం!!

ఇందుకు స్థానిక నిర్వాహకులు శ్రీ కోడూరి ప్రసాద్‌గారు, శ్రీ వై.ఎస్.రావ్‌లు అభినందనీయులు.

మెహెర్‌స్థాన్ ధర్మశాల రెండు అంతస్థుల్లో అనతికాలంలోనే నిర్మించి- ద్వితీయ వార్షికోత్సవం జరుపుకోవడం నమ్మలేని నిజం!! ఇందుకోసం అహర్నిశం శ్రమిస్తున్న శ్రీ వై.ఎస్.రావ్‌ను ప్రత్యేకంగా తెలుగువారందరూ తప్పక అభినందించాలి!!





బదులు జై మెహెర్‌బాబా అనాలని ఆమె సూచించారు. బాబాలు ఎందరో వస్తున్న తరుణంలో జైబాబా అనేకంటే జై మెహెర్‌బాబా అనడం భావ్యమని ఆవిడ ఉద్బోధించారు. అలాగే శ్రీమతి డాలీ దస్తూర్ మెహెరాబాద్ సమాధి సేవలో పాల్గొనేందుకు వీలుగా హిందీ నేర్వడం తప్పని సరిగా పేర్కొన్నారు. హిందీ జాతీయ భాషగా అభివర్ణిస్తూ - తెలుగు వారందరూ హిందీ తప్పక నేర్వాలని ఆమె హితవు పలికారు. ప్రతాప్ ఆహిర్ తన ప్రసంగంలో అవతారుడు మానవాళి కోసం అనుభవించిన అనేక ఇక్కట్లు గురించి వివరించారు.

చివరిగా మెహెరస్థాన్ ధర్మశాల కార్యదర్శి శ్రీ వై.ఎస్.రావ్ తన వార్షిక నివేదిక చదువుతూ - తమ బ్యాంక్ బ్యాలెన్స్ కేవలం రు. 19 వేలు మాత్రం ఉన్నాయన్నారు. ధర్మశాల నిర్వహణకై నెలకు సుమారు 5 వేలు అవసరం వస్తుంది. ప్రస్తుతం బ్యాంకు బ్యాలెన్సుతో 4 నెలలు గడిచినా, ఆ పై నిర్వహణ భారం బాబాపై మోపవల్సిందేనన్నారు. ఇందుకోసం, సుమారు ఐదు లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి- వచ్చే వడ్డీని నిర్వహణ ఖర్చులకు ఉపయోగించాలని తాము ప్రతిపాదిస్తున్నామన్నారు. ఈ విషయమై తక్షణం స్పందిస్తూ శ్రీమతి హెచ్.శారదా ప్రసాద్ తమ వంతుగా ఆ నగదు మొత్తాన్ని అందజేస్తామని ప్రకటించారు.

దీవి సుబ్బారావు, హైదరాబాద్, ప్రసంగిస్తూ బాబాని వర్ణించడం చాలా కష్టం అన్నారు. God speaks గ్రంధం పఠించడం వల్ల అన్ని సందేహాలకు సమాధానాలు చిక్కుతాయన్నారు. జూలై 27 ఆదివారం ఉదయం 7.30 నుండి సాయంత్రం 5 గంటల దాకా కొనసాగిన సహవాస్ కార్యక్రమంలో శ్రీ సి.వై.చింతామణి బృందం- విజయనగరం, శ్రీమతి వై. పద్మావతి - తాడేపల్లిగూడెం, శ్రీ మల్కిపురం రామారావ్, శ్రీ గాంధీ- కాకినాడ, డి. శ్రీనివాసరావు & పార్టీ - శ్రీకాకుళం, తదితరులు అవతారుని గీతాలు హృద్యంగా ఆలాపించారు.

# మెహెరాబాద్‌లో మండలి హాలు

దిగువ మెహెరాబాద్‌లో వున్న విశాలమైన మండలిహాలు బాబా ప్రేమికులందరికీ బాగా పరిచయమే. 1948 జూలై 23న ఈ మండలి హాలును ప్రారంభించారు. ఈ హాలు పై కప్పు- టేకుతో చేసిన వాసాలపై వెదురు తడికలు- ఆపైన బంగాళ పెంకు పరిచారు. కాగా నాటి నుండీ రిపేరు చేయని ఈ హాలుపై కప్పును ఊడదీసి క్రొత్తగా వెదురు తడికలు- బంగాళా పెంకులు పరిచి కొద్దిపాటి రిపేరు ఇటీవల చేశారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తయ్యాయి.

# సహనము

-పి.పి.వి. కృష్ణమూర్తి

అవతార్ మెహెర్‌బాబా సహనం (Patie³nce) గురించి ఇలా అన్నారు.

జీవితంలో సహనం పాటించడమనేది చాలా కష్టం. సహనాన్ని సంపూర్తిగా పాటిస్తే జీవితంలోని అన్ని కష్టాలను అధిగమించినట్లే అన్నారు బాబా.

అనుకూల పరిస్థితులలో, అనుకున్నవి జరగనప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి తగిన శక్తి కావాలి!!

జీవితంలో మరణం ఒక దుర్భరమైతే, సహనంగా ఉండటం అంతకంటే దుర్భరమైనది.

ఎప్పుడైతే "సహనాన్ని పరీక్షింప బడుతుందో, అప్పుడా వ్యక్తి సహనం కంటే మరణాన్నే ఆనందంగా భరించవచ్చుని అనుకుంటాడు.

సహనం జీవితం యొక్క శక్తి. ఇది ఆధ్యాత్మిక శక్తి లేదా మరి అనేక ఇతర శక్తులకంటే గొప్ప సుగుణమనాలి. సహనం ద్వారా అన్ని సమయాల్లో, జయాపజయాల్లో ఆనందం లభిస్తుందని బాబా అన్నారు.

బాబా అంటారుకదా! ఎవరైతే సరియైన మానసిక నియంత్రణ (Mental control) గావించుకుంటారో అట్టి వారికి మోహపూరితమైన ఆశ (Passion) నుండి శాంతి, బంధనాలనుండి (bondage to freedom) స్వేచ్ఛ, జంతుతత్వాన్నించి స్వచ్ఛత (animality to purity) పొందుటకు సహాయపడుసన్నారు.

కోపాన్ని నియంత్రించుకొనుటకు (How to control anger) బాబా ఇలా ఓ సలహా ఇచ్చారు.

నీకు కోపము కలిగినా, మనస్సులో మోహపూరిత ఆలోచనలు వచ్చినా, నా 'నామాన్ని' వెంటనే జ్ఞాపకం చేసుకోమన్నారు.

ఒక దోమతెర చుట్టూతా దోమలు ఎన్ని తిరుగుతున్నప్పటికి మిమ్మల్ని కుట్టకుండా దోమతెర ఎలా కాపాడుతుందో అలాగ లోభం- మోహం వైపు మీరు మొగ్గుచూపకుండా నా నామజపం మిమ్ముల్ని రక్షిస్తుంది అన్నారు.

దీని వల్ల నాకు కావలసిన రీతిలో మీ హృదయాలు ప్రక్షాళన అవుతాయి. మీ స్వచ్ఛమైన హృదయంలో నా దివ్యరూపం ప్రకటీకృతమవుతుందని బాబా ఒక సందర్భంలో పేర్కొన్నారు.





# గురుపౌర్ణమి కోఠిసెంటర్ 35వ వార్షికోత్సవం

18 జూలై 2008, శుక్రవారం, అవతార్ మెహెర్‌బాబా కోఠీ హైదరాబాద్ సెంటర్ 35వ వార్షికోత్సవం జరిగింది. సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు బాబా నామ జపము, 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమములు జరిగాయి. శ్రీమతి శైలజ, సుశీల, శ్రీరమణ, సంతోష్, గోపీ చక్కని భజనలు వినిపించారు. శ్రీ తోట నాగేశ్వరరావు మెహెర్‌బాబా ఇచ్చిన విశ్వసందేశము చక్కగా చదివి బాబా మాటలు చెప్పారు. మెహెర్ ఆనంద్, మెహెర్ నిధి, మెహెర్ రిషిక **"హమ్‌కో సారె బాబా ప్రేమీ అచ్చీలగతే హై"** అంటూ చక్కగా గానం చేశారు. దీవి సుబ్బారావుగారు రాసిన **"ఎవరికి ఆహ్వానం"** అను నాటిక శ్రీ విన్నకోట సుధాకర్ పర్యవేక్షణలో చక్కగా ప్రదర్శించారు. కాశీ విశ్వనాథ్, రమ్య, కిరణ్మయి నోరి, మంజు, వినిత, స్రవంతి, ఆనంద్ మెహెర్, వారి వారి పాత్రలను చక్కగా పోషించారు. ఆరోగ్యం, ధనం, ప్రేమ, ఇంటికి వచ్చి తలుపు తట్టి మాలో ఒక్కరు మీ ఇంట్లో వుంటారు. ఎవరిని ఆహ్వానిస్తారు అని ఇంట్లోవున్న అత్తగార్ని, మామగార్ని, కోడలుని అడిగితే వాళ్ళు వాదులాడుకుని చివరికి ప్రేమను ఆహ్వానిస్తారు. ప్రేమతో పాటు ధనం, ఆరోగ్యం కూడా లోపలకువస్తాయి. అయితే, ప్రేమ స్థానంలో మెహెర్‌బాబా ప్రవేశిస్తారు. ప్రేమ ఎక్కుడవుంటే అక్కడ బాబా వుంటారు కదా, అనే సత్యంతో నాటకం ముగుస్తుంది. పాత్రధారులలో ఎవరికీ నాటక అనుభవం లేకపోయినా యువత వారి చదువులు, ఉద్యోగ బాధ్యతలతో తలమునకలై వుండి కూడా ఉత్సాహంగా, నాటికను చక్కగా రక్తి కట్టించారు.

ఈ కార్యక్రమానికి సుమారు 300 మంది హాజరైనారు. ప్రేమవిందుతో కార్యక్రమం ముగిసింది.

# ప్రవచనాలు

మెహెర్‌బాబా ప్రవచనాలు (DISCOURSES) వ్యావహారిక తెలుగులో - అందరికీ అర్థమయ్యే రీతిలో అనువదించి పంపగోరే రచయితలను సాదరంగా ఆహ్వానిస్తున్నాం!!

అవతార్ మెహెర్‌బాబా స్వయంగా రాసిన (DISCOURSES) గ్రంథంలోని ఏదేని ఒకటి లేదా రెండు అంశాలపై భావం చెదరని స్వేచ్ఛాను వాదాన్ని మెహెర్‌బాబా పాఠకులకు అందజేయవల్సిందిగా కోర్తున్నాం!!

# బాటసారులు

మస్తుల గురించి ఎక్కువ శ్రమపడిన బైదుల్, కాకాలు బాబా తమకు "తాళంచెవి" ఇస్తేనే తాము ఏ మస్తునైనా తీసికొనివెళ్ళగలమనే నమ్మకము కలిగి యుండిరి. ఈ తాళంచెవి ఇష్టంలేకపోయినా ఆ మస్తు తమవెంట వచ్చుడటకు సుముఖుడయేటట్లు చేసే ఒక అదృశ్యశక్తివలె నిర్భందించునని వారి విశ్వాసము ఆ చెవి తమ స్వాధీనంలో లేదో లేక తాళం తాత్కాలికముగా చెడిపోయినదో ఏమోగాని చట్టిబాబాను మా వెంట తీసికొనివచ్చుటకు ఎన్నో గర్హనీయమైన రీతులు అవలంబింపవలసివచ్చినది. మమ్ములను ఎంత తప్పించుకుందామని చూచినా చట్టిబాబాను తనవూరికి 900 మైళ్ళ దూరంలో ఎక్కడో ఒక రైలుస్టేషన్ ప్లాట్‌ఫారం మీద వదలివేయుట అనేది ఎంత బలహీనము నిర్దయ అయినపనో మేము గ్రహించి ఆయనను మాతో తీసికొనివెళ్ళుటకు మేము మా ప్రయత్నము వదలకుండా ఉండడం న్యాయం అనిపించింది మాకు.

చట్టిబాబా ఫ్లాట్‌ఫారంమాద రాత్రంతా అలాగే కూర్చుని మురునాడు వచ్చిన రైలులోకూడా ఎక్కమంటే ఎక్కలేదు. ఎలాగైతేనేమి ఒక పోలీసాయన కొంచెం పటాటాపం చేయగా ఆయన సహాయంతో ఒక పెట్టెలోకి సాయంబట్టి ఎక్కించేము. అయితేనేమి అంతటితో మా కథ ముగియలేదు. ఆ రైలు ప్రతి స్టేషన్‌లోనూ పావు గంట మొదలు రెండుగంటలవరకు ఆగుచు తుదలేని భారతావనిమీద ఈదురోమని వెళ్ళుచున్నది. పగలంతా స్టేషన్ వచ్చినప్పుడల్లా చట్టిబాబా తలుపుదగ్గరకు తోసుకుని వెళ్ళి దిగిపోవుటకు ప్రయత్నించెడివాడు. బైదుల్ ఒక తలుపుదగ్గర నేను రెండవ తలుపుదగ్గర కాపలా కూర్చున్నాము. చట్టిబాబాకే గాక మేము అతని స్వేచ్ఛకు అవరోధము కల్పించి నిర్బందించుచున్నానమని తోటిప్రయాణీకులకు కూడా మాచర్య అయిష్టముగా నుండెను.

విసువు జనించెడి ఈ దీర్ఘ ప్రయాణము మూడుదినములు పట్టెను. ఆరోజు కారోజు చట్టిబాబా తన మూర్ఖత సడలించిచెప్పిన మాటవినజొచ్చెను. అప్పుడప్పుడు ముఖంగా కూడా ఉండెను. ఆ విధంగా ఉన్నప్పుడు మాకు చాలాసంతోషము కలుగుచుండెడిది. మా శరీరము మరికితో ఉన్నను మేము అలసియచున్నను అతని ముఖమును జూచి మేము అభినందిచుకొనువారము. పాపము కొత్వాల్‌కి రెండవ రోజున జిగటవిరేచనములతో బాధప్రారంభించినది. నాకు, బైదుల్‌కి ఈ చట్టి బాబాతో సరిపోయేది గావున అతనిబాధ తగ్గుటకు మేమేమీ చేయలేకపోతిమి. అయినను అతడు తన కడుపునొప్పిని సహించెను. నీరసమును ఓర్పుతోభరించెను. మాకు ఒడలంతా చెమటతోను దుమ్ముతోను నిండి దుర్భరముగా నుండెను. క్షౌరమయినాలేక చూచుటకు అసహ్యముగా తయారయి నాలుగవరోజుకు మెహెరాబాద్ చేరుకొంటిమి. చట్టిబాబా మాత్రము, మిగిలిన మస్తులవలెనే





ఆయనకుకూడా నిద్రాహారముల ప్రమేయం లేకపోయినా, అందరికంటె నవ వికాసంతో ఉండెను.

తరువాత చట్టిబాబా మెహెరాబాద్‌లో మూడు నెలలు ఉండెను. ఈ కాలములోనే స్నానానికి ఇదివరకుకంటె ఎక్కువనీరు ఉపయోగపడుచుండెను. ఈ కాలములోనే స్నానాత్పుర్వము తలమీద మన్ను పోసికొనుచూ ఉండెను. స్నానమునకు లెమ్మని అతడిని తీసుకొని వెళ్ళుట ఎప్పుడూ కష్టముగా నుండెడిది. కాని స్నానాలగదికి చేరగానే మాత్రం నవ్వుకుంటూ కూర్చుని చేద తరువాత చేదనీళ్ళు తనమీద పోయబడుచున్నపుడు ఆనందముతో పుక్కిలించుచూ ఉండెడివాడు. ఆరోజులలోనే ప్రతి దినమున 200 బకెట్ల నీటితో అతనిని స్నాము చేయించెడివారు. ఆ కాలమందే అతనికి జఠరాగ్ని బాగా ప్రజ్వలించేది కాబోలు అమితముగా ఆకలివేయుటచే ఎంత పెట్టినా తృప్తిపడక- అప్పుడు రేషన్ రోజులింకా రాలేదు గావున ఆహారపు కొరత లేనందువలన బాగా పుష్కలంగా పెట్టేవారు- ఇంకా ఆకలి తీరలేదని అడిగి పెట్టించుకొని తినుచున్నను తనకు చాలినంత ఆహారము పెట్టుటలేదని ఫిర్యాదు చేయుచుండెడివారు.

1940 నవంబరు ప్రారంభంలో మొదటి సింహళమునకు తరువాత భారతదేశంలో అనేక పట్టణములకు బాబా ప్రయాణములకు బాబా ప్రయాణం కట్టిరి. పాఠకుని విసిగించు యిష్టములేక ఆ వూళ్ళ పేర్లు ఏ తేదీలతో ఎక్కడికి వెళ్ళినదీ ఆ వివరములన్నియు ఇక్కడ తెలుపుటలేదు. గ్రంధాంతమునందు యిచ్చిన దేశపటములో ఈ పర్యటన వివరములు చూపబడినవి. ఈ ప్రయాణములన్నిటియందు సెప్టెంబరు 1941లో నాగపట్నమునకు తాను తిరిగి వెళ్ళినంతవరకు బాబాతోను మండలితోను చట్టిబాబా కూడానే తిరుగుతూవచ్చెను.

సింహళమునందు వీరంతా మొదట కొన్నినాళ్ళు ఒక కొబ్బరితోటలో చల్లని నీడలో ఉన్నాడు. ప్రతిరోజు మామూలుగా చట్టిబాబాను బాబా స్నానం చేయిస్తూవుంటే ఇప్పుడు తనకు బాబా చాలా కష్టము కలిగించినారని బాబానే తాను స్నానము చేయించుట మొదలిడెను. ఈ విధంగా ఒక వారం రోజులు చట్టిబాబా స్వయముగా బాబాను ప్రతిరోజు పది పన్నెండు బకెట్ల నీటితో స్నానము చేయించుచుండెను.

కొద్ది రోజుల తరువాత ఈ బృందమందరు కాందీనగరమును చుట్టియున్న కొండల వాలువ ఉన్న తేయాకు తోటలోని ఒక యింటిలోకి బస మార్చేరు. అక్కడికి వెళ్ళిన తరువాత ఎందుచేతనోగాని చట్టిబాబా వైఖరి చిత్రంగా మారిపోయి, అతడు ఏదో పెదవులతో శబ్దం చేయుచుండెడివాడు. ఒక రోజు మధ్యాహ్నం ఏమీ కారణం లేకుండగానే, ఇదివరకు ఎప్పుడూ కనపరచని విపరీతమయిన కోపము ప్రదర్శించి అతని గదిలోని వస్తువులన్నీ గిరవాటువేసి కిటికీల అద్దములన్ని బ్రద్దలుకొట్టి పారవేసి ఒక చీపురు తీసుకొని నేలమీద కొట్టుట ప్రాంభించెను. బాబాను పిలుచుకొనివచ్చిరి. గాని చట్టిబాబా లోపల గడియవేసుకొని తనకు వంట్లో బాగాలేదని బాబాను వెళ్ళిపొమ్మని లోపలినుంచి కేకలువేసెను. *(సశేషం)*

# స్త్రీ - మండలి అవసరమా?

మెహెరాజాద్‌లో మెహెరా, మణి, డా॥ గోహెర్- ఇలా పలువురు స్త్రీ మండలి మెహెర్‌బాబాతో వుండే వారు కదా? బాబా దగ్గర స్త్రీ మండలి ఎందుకు? వారేం చేస్తారు?? 1920వ దశకంలోనైతే స్త్రీ మండలి ఎగువ మెహెరాబాద్‌లో ఉండేదికదా!!

వారు నివసించే భవనాలకు ఎత్తైన ప్రహరీగోడ ఉండేది. అక్కడ ఉండే స్త్రీ మండలి సభ్యులు ఎవరూ పురుషుల్ని చూసి వుండరు.

కనీసం మగవారి పేరు సయితం విని వుండరు.

పురుషనామం నిషిద్ధం!!

మెహెరాబాద్ స్త్రీ మండలి సభ్యుల తీరు ముస్లింలలో సహజంగా కనిపించే 'పరదా' ఆచారానికి అనుగుణంగా ఉందనిపిస్తుంది.

ఇలాంటి ఆలోచనలు 1970 ప్రాంతంలో నాకు అనేకమార్లు వచ్చాయని మెహెర్‌బాబా వాషింగ్‌టన్ సెంటర్ నిర్వాహకులలో ఒకరైన జెఫ్ వొల్వెర్‌టన్ తన వ్యాసంలో పేర్కొన్నారు. ఆయన ఈ విషయమై ఇంకా ఇలా అన్నారు.

“ఇవే ప్రశ్నలు నన్నెవరైనా అడిగితే కూడా సరైన సమాధానం నా దగ్గర ఉండేదికాదు. కొంత ఇబ్బంది పడేవాడిని.

ఐతే, ఇదంతా- బాబా ఇచ్ఛ. ఆయన నియమ నిబంధనల మేరకు, ఆయన ఆదేశాల్ని - విధేయత, వినమ్రతలతో అమలు చేయాలి- తప్పించి ఎదురు మాట్లాడరాదని ఎవరైనా క్రొత్తవాళ్ళు నన్నడిగితే సమాధానం ఇచ్చేవాడని.

ఐతే, నా ఈ సమాధానం కప్పదాటు విధానమని నాకు తెలుసు. సరైన జవాబు కాదనీ నాకు తెలుసు.

సంవత్సరాలు గడిచిపోతున్నాయి. ఒకసారి నేను సెలవుల్లో మెహెరాబాద్‌కు వచ్చినప్పుడు - బాబా సూచనల మేరకు కొంతమందితో కల్సి నేను షిరిడీకి దగ్గర్లోవున్న సాకోరీ- ఉపాసనీ మహారాజ్ ఆశ్రమానికి వెళ్ళాను. సాకోరీలో ఉపాసనీ మహారాజ్ ఆశ్రమంలో మేం మెహెరాబాద్ నుంచి వచ్చామని తెలిసి, వారు మమ్ముల్నెంతో సాదరంగా ఆహ్వానించారు.

గోదావరిమాయి- ఇతర ఆశ్రమ కన్యలు మాకు భోజనం వడ్డించారు.

ఉపాసనీ ఆశ్రమంలో “ఉపసనీ మహారాజ్ ప్రవచనములు” 'UPASINI'S DISCOURSES' పుస్తకానొకదాన్ని కొనుగోలు చేశాను.





ఈ పుస్తకం చదువుతుంటేనే పైన పేర్కొన్న నా ప్రశ్నలకు జవాబు దొరికిందని 'జెఫ్' ఇలా అన్నారు.

ఉపాసనీ ప్రవచనాలలో హిందూ ధర్మశాస్త్ర ప్రకారం, హిందూ వివాహ వ్యవస్థలో భార్యా- భర్తల సంబంధాన్ని ఆయన ఇలా వివరించారు.

భార్యా-భర్తల నడుమ మూడు రకాల సంస్కారాల వలయముంటుంది.

**1) సాత్విక్ సంస్కారాలు**

కుటుంబంలోని భార్య వల్ల సాత్విక్ సంస్కారాలు అబ్బుతాయని మహారాజ్ అన్నారు. సాత్విక్ సంస్కారాలు నిర్మలమైనవి, పవిత్రమైనవి, చాలా తేలికైనవీ అని ఉపసనీ వర్ణించారు. సాత్విక్ సంస్కారాలు సంసారాభివృద్ధికి, ఇంట్లో పిల్లల అభివృద్ధికి దోహద పడతాయని మహారాజ్ పేర్కొన్నారు.

**2) రాజసిక్ సంస్కారాలు**

ఇక రెండవది - రాజసిక్ సంస్కారాలు. ఇది ప్రాపంచికంగా సమాజంలో తిరుగాడే భర్త వల్ల సంసారంలో ప్రవేశిస్తాయన్నారు. ఇవి భారమైన సంస్కారాలన్నారు.

**3) తామసిక్ సంస్కారాలు**

ఇక కడపటిది - ఆఖరిదీను. తామసిక్ సంస్కారాలు సామాజికంగా చేసే తప్పొప్పుల వల్ల సంక్రమిస్తాయి. ఇవీ మరింత బలమైనవి- భారమైన సంస్కారాలు అని మహారాజ్ అభివర్ణించారు.

భార్యా భర్తల అనుబంధం 1920 నాటి పరిస్థితులననుసరించి ఉపాసనీ గ్రంథంలో ఏమన్నారంటే సంసారంలో భార్య- సాత్విక్ సంస్కారాలును తమ ఇంట్లో పెంపొందిస్తుంది.

సాత్విక్ సంస్కారాలు- చాలా తేలికైనవి- స్వచ్ఛమైనవీను. ఈ సంస్కారాలు ఆధ్యాత్మిక ఉన్నతిని- ప్రశాంతతను సంసారంలో కలగజేస్తాయన్నారు. తమ వృత్తిపరంగా సమాజంలో తిరుగుతూ, పలువురిని సంప్రదించడం ద్వారా- తమతో తీసుకువచ్చే అనే సంస్కారాల భారం- ఇంట్లో భార్య వల్ల పెంపొందే సాత్విక్ సంస్కారాలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తిగా మునిగి, కరిగి పోతాయని ఉపాసనీ వివరించారు.

అలా చెప్పుకొస్తూ, ఉపాసనీ మహారాజ్ సంస్కారాలపై మరింత వివరణను- ఇలా చెప్పడం కొనసాగించారు.

అదేమంటే, మహారాజ్ ఆశ్రమంలో నెలకొన్న ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణంలో తన చుట్టూతా గల సుమారు 70 మంది 'ఆశ్రమ కన్య'లు యూవత్ సమాజానికే అవసరమయ్యే సాత్విక్ సంస్కారాలు వెదజల్లుతున్నారని ఉపాసనీ ముగించారు.

యావత్తూ ప్రపంచంలో జరుగుతున్న అనేక యుద్ధాలు, మరి ఇతర రకాల రోగాలు, సమస్యలు - ఇబ్బందులు అన్నీ ఇక్కడ ఉత్పత్తయ్యే సాత్విక్ సంస్కారాల దిశవైపు ఆకర్షితమవుతున్నాన్నారు. ఆ భారసంస్కారాలన్నీ ఇక్కడ కనుమరుగైపోతున్నాయన్నారు.

ఐతే, ఈ విషయాలన్నీ మహారాజ్ ఆశ్రమ కన్యలకు ముందుగానే తెలుసా? వారికి ఈ విషయమై ఏమైనా అవగాహన వుందా? అంటే, మహారాజ్ ప్రస్తావించలేదు.

అనంతరం - మహారాజ్ ప్రవచనాలను - మెహెర్‌బాబాతో ఉన్న మెహెరా మణి, డా॥గోహెర్, మరి ఇతర స్త్రీ మండలికి, స్త్రీ మండలి ఆవశ్యకతకు నేను అన్వయించుకున్నాను.

ఇదంతా ఇంగ్లాండు దేశీయుని, ఇంగ్లీషు వాని అభిప్రాయం. ఆయన జనవరి 2008లో చేర్రాలు చేసిన వ్యాసమిది. గ్లో- పత్రికలో ప్రచురితమైంది.

శ్రీ ఎ.ఎస్. జగన్నాథం, హైదరాబాద్ ద్వారా శ్రీ నోరి హనుమంతరావు, కోఠి సెంటర్ మాకు ఆ వ్యాసం నకలు యిచ్చారు.

ఇంగ్లాండు వాని వివరణ మీకు సమ్మతమేనా??

మీ సమాధానం సెప్టెంబర్ సంచికలో రాసిపంపండి.

## తెట్టెకుంటలో

మెహెర్‌బాబా 83వ మౌనదిన వార్షికోత్సవం సందర్భంగా 9-7-2008 అర్ధరాత్రి నుంచి 10-7-2008 అర్ధరాత్రి వరకూ మౌనం పాటించడమైంది. ఈ ఉత్సవంలో దాదాపు 85 మంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. సిరిసిల్ల సెంటర్ మరియు అగ్రహారం ట్రస్టు నుండి సుమారు 50 మంది ప్రేమికులు మెహెరాబాద్ వెళ్ళారు.

## వివాహం

తాడూరు రామస్వామి- రమాదేవి గారి ఏకైక పుత్రిక చి॥ల॥సౌ॥ మెహెర్ ప్రియ వివాహము చి॥ రాముతో 08.08.2008 శుక్రవారం రోజన ఉదయం గం॥9-30 ని॥లకు అన్నపూర్ణ కళ్యాణ మండపం ఎ.ఎస్.ఎస్. కాలేజి దగ్గర, అన్నపూర్ణ కాలనీ, ఫోర్ట్ రోడ్, వరంగల్‌లో ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

## శ్రద్ధాంజలి

శ్రీ కె.కె.రామక్రిష్ణన్, పూనా సెంటర్, శ్రీ చంద్రమౌళేశ్వర రావు, విజయవాడ వారి మృతి సందర్భంగా కరీంనగర్ జిల్లా, గోదావరిఖని మెహెర్ సెంటర్ ప్రేమికులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిముషాలు మౌనంగా ఉన్నామని శ్రీ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.





# మెహెరు ప్రేమికుని వేడుకలు

***- శ్రీమతి ఎమ్.ఎస్.మణిశంకరరెడ్డి, మచిలీపట్నం***

రాయి నుంచి మానవుని వరకూ
పరిణామావస్థలో నున్న జీవులు
సృష్టి స్థితిలయకారకుడైన
పరబ్రహ్మ పరమాత్మ స్వరూపుడైన
శ్రీ మెహెరు ప్రభుని అభయ ముద్రకై
ఎంతో ఆశతో మరెంతో ఆరాటంతో
నీకు అంకితమగుటకు వేచియున్నవి దేవా
శత కోటి సూర్యప్రభల కాంతి కిరణాలతో
ప్రకాశించే ఓ పరంధామా
మహోగ్రంగాం “ఉవ్వెత్తున ఎగసి పడే
సముద్రకెరటాలలాంటి కోరికల సముదాయాన్ని
ఎంతో ఓర్పుతో నేర్పుతో పగ్గం పట్టి అపారమైన నీ కరుణతో
కళ్ళెం వేయగలిగిన ఓ ప్రేమావతారా
అనంత సాగరంలాంటి, సంసారమాయలో పడిన సకల జీవులను
కష్టాలనే కెరటాలతో చిలికి, సంస్కారాలనే నురగిన వెలికి తీసి
సంస్కరించ గలిగిన ఓ సదమల హృదయా
కర్మానుసారం జన్మలు తీసుకొనే పరంపరలో
అలసిన తనువు అలా జీవన ప్రయాణం సాగిస్తూ
చెదరిన మనస్సుతో జీవిత సమరంతో
పోరాడుతున్న ఈ దీనులందరినీ
నీ కరుణా వీక్షణతో, నీ చల్లని చిరునవ్వుల చిరుజల్లులలో గంతులు వేస్తూ
ఆహ్లాదపడుచున్న నీ ప్రేమికులెల్లరూ
నిత్య నూతన సౌరభంతో శోభిల్లిన
నీ సాన్నిధ్యాన్ని కోరుతూ, నీ ప్రవచనాల తలపుల ఊహగానంతో
ఊయల లూగుచూ, మత్తిల్లిన హృదయవీణ తంత్రులను మీటగా
వెలువడే రసరమ్య గానాల
గాన లహరిలో ఓలలాడుచూ ఉప్పొంగిపోవుచూ
నీ పద సన్నిధి సాంగత్యాన్ని కోరుతూ
నీ కర్పతమైన ఈ తనుమన ప్రాణములు
సదా నీ నామస్మరణలో మనుగడ సాగేటట్లుగా
దీవించమని కడు వినయముతో
నీ ప్రేమికులెల్లరూ అర్థించుచున్నారు దేవదేవా